జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 47 | హైదరాబాద్, డిసెంబరు 12 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## ప్రజలకు స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేసేందుకే...

# జిల్లాకో మెడికల్ కాలేజీ: హరీష్‌రావు



హైదరాబాద్: ప్రజలకు సమీపంలోనే స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తున్నారని, అనవసరంగా పేషెంట్లను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయొద్దని, అక్కడే మంచి వైద్యం అందించాలని మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, డీఎంఈ రమేశ్ రెడ్డి, టీఎస్ఎంఐడీసీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో 56 టిఫా స్కానింగ్ మిషన్లు ఏర్పాటు చేశామని, వీటితో అన్ని రకాల పరీక్షలు గర్భిణులకు ఆసుపత్రుల్లో అందేలా చూడాలన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ యూనిట్ అన్ని ఆసుపత్రుల్లో ఏర్పాటు చేశామని, ప్రతీ సోమవారం ఆర్ఎంవోలు, సూపరిడెంట్లు సమావేశమై ఇన్‌ఫెక్షన్ కంట్రోల్‌పై సమీక్ష జరిపి, అవరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్‌ను నర్సును గుర్తించి వారికి నిమ్స్‌లో శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ప్రతీ హాస్పిటల్‌లో ఇన్ఫెక్షన్ సమస్యలు రాకుండా పకడ్బందీగా పని చేయాలని, అన్ని ఆసుపత్రులకు ఎయిర్ శాంపిలర్స్ పంపించినట్లు వివరించారు. ఎయిర్ చెకింగ్‌తో పాటు, స్టెరిలైజేషన్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని, డిచ్చార్జ్ సమయంలో వైద్యులు రాసిన మందులు అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇచ్చే పంపాలని ఆదేశించారు. రోగులు డబ్బులు పెట్టి బయట కొనుక్కునే పరిస్థితి ఉండొద్దని, ప్రతి ఆసుపత్రిలో మూడు నెలల బఫర్ స్టాక్ మెయింటైన్ చేయాలని స్పష్టం చేశారు. దీనిపై ఆర్ఎంవోలు, సూపరిడెంట్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

(మిగతా 2లో..)

# 'కవిత'పై ప్రశ్నల వర్షం..

### మరోసారి విచారణ..!
### ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ముగిసిన కవిత విచారణ
### సుమారు ఏడున్నర గంటలకు పైగా సాగిన విచారణ
### కీలక ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన కవిత
### సీబీఐ విచారణ ముగియగానే.. కేసీఆర్‌తో కవిత భేటీ



హైదరాబాద్... ప్రజాపాలన: దేశంలో సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలకంగా మారిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీబీఐ విచారణ ముగిసింది. ముందే చెప్పిన విధంగా ఉదయం పదకొండు గంటలకే వచ్చిన అధికారులు.. సుదీర్ఘంగా విచారణ చేశారు. సుమారు ఏడున్నర గంటల పాటు కవితపై అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. పదకొండు గంటలకు వచ్చిన అధికారులు విచారణ మొదలు పెట్టగా.. ఆరున్నర వరకు ఈ విచారణ సాగింది. కవిత ఇంట్లో ప్రత్యేక గదిలో.. ఆమె అడ్వకేట్ ఆధ్వర్యంలోనే విచారణ సాగింది. అయితే.. ఈ కేసుకు సంబంధించిన పలు కీలక అంశాలను కవిత నుంచి తెలుసుకున్నారు. ఈ కేసులో అధికారులకు ఉన్న సందేహాలను సంధించిన అధికారులు.. ఆమె ఇచ్చిన సమాధానాలను రికార్డు చేసుకున్నారు. అయితే... లిక్కర్ కేసు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే సీబీఐ అధికారులు విచారించింది. అమిత్ అరోరా ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా అధికారులు కవితను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. సిసోడియా, అరోరా, అభిషేక్ విషయంలో అధికారులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునే నేపథ్యంలో ఎక్కువగా సీబీఐ ప్రశ్నించినట్లు తెలిసింది. మరోవైపు.. 170 సెల్‌ఫోన్లు ధ్వంసం చేశారనే ఆరోపణలపై సీబీఐ స్పష్టత తీసుకున్నట్టు సమాచారం. అయితే.. అధికారులు జరిపిన ఈ సుదీర్ఘ విచారణతో సీబీఐ అధికారులు సంతృప్తి చెందారా.. లేదా అన్నది తెలియాల్సింది. అయితే.. సీబీఐ అధికారులు సీఆర్‌పీసీ 160 కింద నోటీసులు ఇవ్వటంతో.. ఇది కేవలం కల్వకుంట్ల కవిత ద్వారా వివరణ తీసుకునే ప్రక్రియ నేపథ్యంలో.. అధికారులు మరోసారి విచారణ చేసే అవకాశం లేకపోలేదు. ఈరోజు జరిగిన విచారణలో అధికారుల సందేహాలన్ని కవిత నివృత్తి చేసినట్టు అధికారులు భావిస్తే.. ఇంకో సారి విచారణ ఉండకపోవచ్చు అనేది మరో వాదన.



## రేవంత్‌తో కొండా సురేఖ భేటీ

హైదరాబాద్: పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ సీనియర్ లీడర్ కొండా సురేఖ భేటీ అయ్యారు. పీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీకి రాజీనామా లేఖను రేవంత్ కు అందజేశారు. పీసీసీ కమిటీపై అసంతృప్తితోనే రాజీనామా చేస్తున్నట్లు సురేఖ రేవంత్ కు వివరించారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో తన పేరు లేకపోవడం బాధకలిగించదని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ నాయకురాలికి పార్టీలో ప్రాధాన్యత లేదని తెలిపారు. వరంగల్ జిల్లా నుంచి ఒక్క లీడర్ కూడా కమిటీలో లేరన్నారు.

# ఆయుర్వేదం ప్రపంచానికి కొత్త మార్గం

### 3 జాతీయ ఆయూష్ ఇన్‌స్టిట్యూట్‌లను ప్రారంభించిన మోడీ



గోవా: ఆయుర్వేదాన్ని సంప్రదాయ వైద్య విధానంగా ఇప్పటికే 30 దేశాలకుపైగా ఆమోదించాయని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. మన ఆయుర్వేద వైద్య విధానాన్ని మొత్తం ప్రపంచమే గుర్తిస్తోందని ఆయన చెప్పారు. గోవాలో పర్యటిస్తున్న ప్రధాని మోడీ మూడు జాతీయ ఆయూష్ ఇన్‌స్టిట్యూట్ లను మోడీ ప్రారంభించారు. రూ.970 కోట్లతో ఆయూష్ ఇనిస్టిట్యూట్ లను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత 9వ ప్రపంచ ఆయుర్వేద కాంగ్రెస్, హెల్త్ ఎక్స్ పోలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. 50కి పైగా దేశాలు ఈ ఆయుర్వేద ఎక్స్ పోలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రధాని మోడీ భారతదేశ సంప్రదాయాలను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఇది ఒక ముఖ్యమైన ప్రయత్నం అన్నారు. ఇతర దేశాల్లోనూ ఆయుర్వేదాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు.

**ఆయుర్వేదం చికిత్స మాత్రమే కాదు.. ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తోంది**

ఆయుర్వేదం కేవలం చికిత్స మాత్రమే కాదని.. ఆరోగ్యాన్ని కూడా ప్రోత్సహిస్తోందని మోడీ వివరించారు. యోగా, ఆయుర్వేదం ప్రపంచానికి కొత్త మార్గంగా కనిపిస్తోందన్నారు. ఆయుర్వేద వైద్యంపై డేటా బేస్డ్ ఎవిడెన్స్ డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. అంతకు ముందు 2 వేల 870 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన మోపా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మోడీ ప్రారంభించారు. ఈ విమానాశ్రయ నిర్మాణానికి 2016లో ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. అత్యాధునిక పద్దతిలో నిర్మించిన ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు మొదటి దశ పనులు పూర్తి కావడంతో ఇవాళ ప్రారంభోత్సవం చేశారు.

# నేడు ఢిల్లీకి సీఎం కేసీఆర్



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. బీఆర్ఎస్ ఆవిర్భవించిన నేపథ్యంలో ఆయన ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఢిల్లీలో ఉన్న బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజశ్యామల యాగం చేయనున్నారని చెబుతున్నారు. రాజశ్యామల యాగం.... ఈ నెల 13, 14 తేదీల్లో రాజశ్యామల యాగం నిర్వహిస్తారని తెలుస్తోంది. రెండు రోజుల పాటు కేసీఆర్ యాగంలో పాల్గొంటారని తెలిసింది. బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా ఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో ఈ యాగాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో కేసీఆర్ తో పాటు టీఆర్ఎస్ ముఖ్యనేతలు పాల్గొంటారని తెలిసింది.

## ముగిసిన రేసింగ్ లీగ్ .. హైదరాబాద్ టీమ్‌కు సెకండ్ ప్లేస్



హైదరాబాద్ :ఇండియన్ రేసింగ్ లీగ్ ముగిసింది. ఉత్కంఠభరితంగా ముగించిన ఈ రేసులో 'గాడ్ స్పీడ్ కొచ్చి' టీమ్ 417.5 పాయింట్లతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇక 385 పాయింట్లతో బ్లాక్ బర్డ్స్ హైదరాబాద్ టీమ్ రెండో స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో గోవా (282 పాయింట్లు), నాలుగో స్థానంలో చెన్నై (279 పాయింట్లు), ఐదో స్థానంలో బెంగళూరు (147.5 పాయింట్లు), ఆరో స్థానంలో ఢిల్లీ (141 పాయింట్లు) జట్లు నిలిచాయి. ఈసారి రేసింగ్ లో ఆరు టీమ్స్, 12 కార్లు, 24 మంది డ్రైవర్స్ పాల్గొన్నారు. ఈ పోటీలో 250 నుంచి 300 కిలోమీటర్ల స్పీడ్ తో స్పోర్ట్స్ కార్లు దూసుకుపోయాయి. ఇండియన్ రేసింగ్ లీగ్ సందర్భంగా అంతకుముందు మూడ్రోజుల పాటు (డిసెంబరు 9 నుంచి 11 వరకు) పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు. రేసింగ్ జరిగే హుస్సేన్ సాగర్ ఏరియాలో ట్రాఫిక్ డైవర్షన్లు అమలయ్యాయి. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి ఇవాళ్టి వరకు వరకు నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్, ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ రోడ్లను మూసివేశారు. మూడ్రోజులపాటు ఎన్టీఆర్ గార్డెన్స్, ఎన్టీఆర్ ఘాట్, నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్ మూసివేశారు.

## మానేరు ఇసుక తవ్వకాలపై 13లోగా బదులివ్వండి : ఎన్జీటీ




కరీంనగర్ :పెద్దపల్లి జిల్లా మానేరు వాగులో ఇసుక అక్రమ తవ్వకాలపై ఎన్జీటీ విచారణ జరిగింది. బీజేపీ నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై ఇవాళ ఎన్జీటీ చెన్నై బెంచ్ (మిగతా 2లో..)

# వైఎస్ షర్మిల ఆమరణ నిరాహార దీక్ష భగ్నం..

### అపోలో ఆస్పత్రికి తరలింపు



హైదరాబాద్ : వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను రెండో రోజు పోలీసులు భగ్నం చేశారు. దీక్షతో నీరసించిన షర్మిలను చికిత్స నిమిత్తం అపోలో హాస్పిటల్ కు తరలించారు. ఆస్పత్రికి తరలించే ముందే దీక్ష స్థలి వద్ద ముగ్గురు వైద్యులు షర్మిల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. రాత్రి ఒంటి గంట సమయంలో వైద్యుల సూచన మేరకు షర్మిలను పోలీసులు హాస్పిటల్ కి తరలించారు. షర్మిల ఆరోగ్యం క్షీణిస్తోందని ఆమెను దీక్షా శిబిరం నుండి ఆస్పత్రికి తరలించారని తెలుస్తోంది. తాను చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లోటస్ పాండ్ లో షర్మిల ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు.. తమ కూతురు షర్మిలను చూసేందుకు వైఎస్ విజయమ్మ జూబ్లీహిల్స్ లోని అపోలో ఆస్పత్రికి వెళ్లారు. హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి షర్మిల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అపోలో హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగంలో షర్మిలను చేర్పించి చికిత్స అందిస్తున్నారు. అంతకుముందు లోటస్ పాండ్ లో తన ఇంటి వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

**హాస్పిటల్‌కు షిఫ్ట్ చేయాలె**

శనివారం సాయంత్రం సిటీ న్యూరో హాస్పిటల్ డాక్టర్లు, వైఎస్ సునీతా రెడ్డి (వైఎస్ వివేకానందరెడ్డి కూతురు).. షర్మిలకు టెస్టులు చేశారు. అరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నదని డాక్టర్ తెలిపారు. 30 గంటలుగా మంచి నీళ్లు సైతం తీసుకోవడం లేదని, వెంటనే ఆసుపత్రిలో చేర్చకపోతే షర్మిల ప్రాణాలకు ప్రమాదమని హెచ్చరించారు. (మిగతా 2లో..)

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా!
జై భీమ్
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్దిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## మానేరు ఇసుక తవ్వకాలపై 13లోగా బదులివ్వండి : ఎన్జీటీ

(మొదటి పేజీ తరువాయి)

విచారణ జరిపింది. దీనిపై అడ్వకేట్ లక్ష్మణరావు వాదనలు వినిపించారు. మానేరు నది నుంచి అక్రమంగా పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో ఇసుక తవ్వకాలపై టీఎస్ఎండీ ఈ ఏడాది మార్చిలో టెండర్లు పిలిచిందన్నారు. టెండర్లు దక్కించుకున్న ఎన్.జె.ఆర్ కన్ స్ట్రక్షన్స్ నిబంధనలు అతిక్రమించి..మానేరు వాగులో భారీగా ఇసుక తవ్వకాలు చేసిందని తెలిపారు. వందల ట్రక్కుల్లో ఇసుక తరలిస్తున్నారని వివరించారు. అగ్రిమెంట్ చేసుకున్న దానికంటే ఎక్కువ ట్రక్కుల్లో ఇసుక తరలించారని ఆరోపించారు. దీనిపై ఈ నెల 13లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఎన్జీటీ చెన్నై బెంచ్ ఆదేశించింది.

## ‘కవిత’పై ప్రశ్నల వర్షం..

(మొదటి పేజీ తరువాయి)

అయితే.. విచారణ ప్రక్రియ ఎలా సాగిందనేది అటు అధికారులు గానీ.. ఇటు కవిత గానీ.. స్పష్టత ఇవ్వాల్సి ఉంది. అయితే.. సీఆర్పీసీ నిబంధనల ప్రకారం.. సుర్యాస్తమయం వరకు పూర్తి చేయాల్సిన విచారణను అధికారులు కొంత ఆలస్యం చేశారు. అంటే.. ఐదు.. ఐదున్నర వరకు పూర్తి కావాల్సి ఉన్నా.. ఓ గంట పాటు ఎక్కువగా విచారింటంతో ఆరున్నర వరకు విచారణ కొనసాగింది. అయితే.. విచారణ నేపథ్యంలో ఎవ్వరినీ ఇంట్లోకి అనుమతించకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయటంతో.. మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు.. ఈ విచారణపై కూడా సీబీఐ అధికారులు కూడా ఎలాంటి వివరణ ఇవ్వకపోవటం గమనార్హం. విచారణ ఈరోజుతో పూర్తయిందా.. లేక మరోసారి విచారించే అవకాశం ఉందా అన్నదానిపై ఎలాంటి ప్రకటన చేయకపోవటంతో.. ఈ ఘటనపై మరింత ఉత్కంఠ నెలకొంది.

**సీబీఐ విచారణ ముగియగానే.. కేసీఆర్‌తో కవిత భేటీ**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఏడు గంటల పాటు సీబీఐ విచారణను ఎదుర్కొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. ఆ వెంటనే నేరుగా ప్రగతి భవన్ కు వెళ్లి సీఎం కేసీఆర్ తో భేటీ అయ్యారు. అనంతరం పలువురు న్యాయ నిపుణులతో కూడా ఆమె భేటీ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అంతకుముందు సీబీఐ విచారణ ముగియగానే.. ఫోన్ లో కేసీఆర్ తో కవిత మాట్లాడినట్లు సమాచారం. ఇక ఇవాళ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6.30 వరకు.. దాదాపు ఏడున్నర గంటల పాటు సీబీఐ అధికారులు కవితను ప్రశ్నించారు. మహిళా అధికారులతో కూడిన ఆరుగురు సభ్యుల సీబీఐ టీం.. 160 సీఆర్పీసీ కింద కవిత స్టేట్ మెంట్ ను రికార్డు చేశారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియా రికార్డింగ్ కూడా నిర్వహించినట్లు సమాచారం. ఉదయం నుంచి అడ్వొకేట్ సమక్షంలో అధికారుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం భోజన సమయం తర్వాత సీబీఐ అధికారులు అడ్వొకేట్?ను బయటకు పంపి.. కవితను విడిగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో ఈడీ కవిత పేరు ప్రస్తావించిన తర్వాత.. కవితకు సీబీఐ నోటీసు ఇచ్చింది. నిందితులైన బోయినపల్లి అభిషేక్ రావు, అరుణ్ రామచంద్ర పిళ్లై, ఇండో స్పిరిట్ ఎండీ సమీర్ మహేంద్రు స్టేట్?మెంట్ ఆధారంగా కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం.

## వైఎస్ షర్మిల ఆమరణ నిరాహార దీక్ష భగ్నం..

(మొదటి పేజీ తరువాయి)

**లోటస్ పాండ్‌లో కర్ఫ్యూ**

శనివారం కూడా లోటస్ పాండ్‌లో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. దీక్ష వద్దకు పార్టీ కార్యకర్తలు, నేతలను పోలీసులు అను మతించలేదు. లోటస్ పాండ్‌కు వెళ్లే అన్ని రోడ్లను బ్లాక్ చేశారు. లోటస్ పాండ్‌లో ఉంటున్న ఉద్యోగులు, ఆఫీస్ స్టాఫ్‌కు బయట నుంచి లంచ్‌ను సైతం పోలీసులు అనుమతించలేదు. మరోవైపు బొల్లారం పోలీస్ స్టేషన్‌లో పార్టీ అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం నుంచి పీఎస్ లోనే ఉంచటంతో సోమన్నకు షుగర్ లెవల్స్ పడిపోగా, వెంటనే హాస్పిటల్ కు తరలించారు. బొల్లారం పీఎస్‌లో 40 మందిని, బంజారాహిల్స్ పీఎస్‌లో ఏడుగురిని ఉంచినట్లు పార్టీ నేతలు తెలిపారు.

## జిల్లాకో మెడికల్ కాలేజీ: హరీష్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

అన్ని వేళల్లో అవసరమైన వైద్యులు, నర్సింగ్ స్టాఫ్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర సేవల విభాగంలో కూడా వైద్య సిబ్బంది తగిన రీతిలో ఉండాలన్నారు. ఎస్ఆర్‌ల సేవలు సద్వినియోగం చేసుకోవాలని, వైద్యపరికరాలు పాడయితే వెంటనే వాటిని గంటల్లోనే రిపేర్ చేసేలా పీఎంయూ విధానం తీసుకువచ్చామన్నారు. మెడికల్ పరికరాలు పాడయితే ఫోన్ ద్వారా లేదా ఈమెయిల్ ద్వారా సమాచారం వస్తే వెంటనే వాటిని రిపేర్ చేస్తున్నామన్న మంత్రి.. వీటిని ఉపయోగించుకోవాలన్నారు. అన్ని వైద్య పరికరాలు పూర్తి వినియోగంలో ఉండాలని, సంబంధిత నిర్వహణ ఏజెన్సీకి ఆన్‌లైన్‌లో విషయం తెలియజేయాలన్నారు. నిర్దేశిత సమయంలో రిపేర్ అయ్యేలా చూడాలని, ప్రతీ ఆసుపత్రిలో నిబంధనల మేరకు రాత్రివేళ పోస్టుమార్టం చేయాలన్నారు. హర్ సే వెహికిల్ అందుబాటులో ఉంచి, ఉచితంగా గమ్యం చేయాలన్నారు. టీచింగ్ హాస్పిటల్స్‌కు 800 మంది సీనియర్ రెసిడెంట్లను పంపామని, ప్రతీ ఆసుపత్రికి 25 నుంచి 30 మంది ఎస్ఆర్‌లు కేటాయించడం జరిగిందన్నారు. సేవలు ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, అవసరం లేని సీ-సెక్షన్ ఆపరేషన్లు జరగకుండా చూడాలన్నారు. వైద్యులు సూచన మేరకే సీ-సెక్షన్ జరగాలని, బర్త్ ప్లాన్ సరిగా నిర్వహించాలని సూచించారు. గర్భిణులు చేయాల్సిన ఎక్సర్ సైజ్‌లు సక్రమంగా చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అందుకు సంబంధించిన వీడియోలు చూసే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# 20 శాతం తగ్గిన సీజేరియన్లు

వరంగల్, డిసెంబర్ 11:తెలంగాణలో సీజేరియన్లు భారీగా తగ్గాయి. గత ఏడాది సీజేరియన్లు సగటున 65 శాతం ఉండగా,ఇప్పుడు అది 45 శాతానికి పడిపోయినది. ది.సర్కారీ ఆసుపత్రులలో డెలివరీలు పెరగడానికి ఆశాలు,ఏఎన్ఎంలే కారణం. ఆయా గ్రామ పరిధిలోని గర్భిణీల పేర్లను నమోదు చేసుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతీ నెల చెకప్?లకు దగ్గరుండి చేపిస్తున్నారు. ప్రసవాల సమయంలోనూ గర్భిణీలు ప్రైవేట్ కు వెళ్లకుండా సర్కారీ దవాఖానలకే తీసుకువెళ్తున్నారు. దీంతో గతంతో పోల్చితే డెలివరీలు పెరిగాయిమాతా,శిశు సంరక్షణ కేంద్రాలు, నార్మల్?డెలివరీల ఇన్సెంటివ్స్ వంటి విధానాల అమలుతో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రతీ నెల వెయ్యి చొప్పున డెలివరీలు పెరుగుతున్నట్లు టీవీవీపీ ఆఫీసర్లు సర్కార్?కు రిపోర్టును అందజేశారు. మంత్రి హరీష్?రావు, టీవీవీపీ కమిషనర్?డా అజయ్?కుమార్? మానిటరింగ్ తో ఆసుపత్రుల ఫర్మామెన్స్?లో ఎంతో మార్పు వచ్చిన.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు గతంతో పోల్చితే పనితీరు మెరుగైనది.తెలంగాణ వైద్య విధాన పరిషత్?విభాగంలో ప్రస్తుతం 162 ఆసుపత్రులు ఉన్నాయి.కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు,ఏరియా,జిల్లా ఆసుపత్రులతో పాటు కొన్ని చోట్ల మాతా, శిశు సంరక్షణ కేంద్రాలున్నాయి. గత కొన్నేళ్లుగా అస్తవ్యస్తంగా మారిన ఈ ఆసుపత్రులలో పది నెలల నుంచి సేవలు మెరుగుపడ్డాయి.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆసుపత్రులలో ఇప్పటి వరకు 1,23,612 డెలివరీలు జరిగాయి.వీరిలో 49,703 మంది ఫస్ట్? టైమ్?ప్రసవానికి రాగా, 27,420 మందికి నార్మల్?డెలివరీలు చేశారు. మిగత వారికి సిజేరియన్లు నిర్వహించారు.ఇక 73,909 మంది రెండు,అంతకంటే ఎక్కువ సార్లు ప్రసవానికి రాగా,వీరిలో 33,491 గర్భిణీలకు నార్మల్?,40,418 మంది సిజేరియన్లు చేశారు.డాక్టర్ల ఆదేశాల మేరకు గర్భిణీల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధానాలపై నిత్యం వివరిస్తున్నారు. గవర్నమెంట్ ఆసుపత్రుల డెలివరీలకు కేసీఆర్?కిట్, తదితర బెనిఫిట్లు ఉంటాయని అవగాహన కల్పిస్తున్నారు.. మంత్రి సూచనతో గైనకాలజిస్టులు అవసరం ఉన్నోళ్లకే సీజేరియన్లు చేస్తున్నారు. పైగా నార్మల్? డెలివరీలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇన్సెంటివ్? లను కూడా ఇస్తున్నది.రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్?ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆసుపత్రులలో 92,46,332 మంది ఓపీకి వచ్చి వివిధ రకాల వైద్యం పొందారు. వీరిలో 8,09,795 మంది ఆసుపత్రులలో చేరి చికిత్స పొందారు. కమ్యూనిటీ హెల్త్?కేర్?సెంటర్ల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు రోగులకు మెరుగైన ట్రీట్మెంట్? అందిస్తున్నారు.గతేడాది టీవీవీపీ ఆసుపత్రులలో 78,95,265 మంది వైద్యం కొరకు ఆశ్రయించగా,ఈ ఏడాది ఇప్పటికే ఫిబ్రవరి నుంచి నవంబరు వరకు 92,46,332 మంది ట్రీట్మెంట్? తీసుకున్నారు.జిల్లా, ఏరియా ఆసుపత్రులలో సర్జరీలు భారీగా పెరిగాయి.గతేడాది 98,348 సర్జరీలు జరుగగా,ఈ సారి ఇప్పటికే 2,49,954 ఆపరేషన్లు జరిగాయి. అంటే దాదాపు మూడు రెట్లు సర్జరీలు పెరిగాయి. వీటిలో 70 శాతం ఆర్థో, మరో 30 శాతం మిగతా విభాగాలకు సంబంధించిన సర్జరీలు ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 1,64,171 మైనర్? సర్జరీలు చేయగా, 85,783 మేజర్?సర్జరీలు నిర్వహించారు. వీటితో పాటు మరో 4984 కంటి ఆపరేషన్లు, 38 మోకీళ్ల మార్పిడిలు నిర్వహించారు.

# నాడు ఉద్యమాల కోట.. నేడు ప్రగతి పూల తోట..



‘జగిత్యాల- జైత్రయాత్ర’తో సామాజిక చైతన్యం నింపిన నేల. భూమి కోసం..భుక్తి కోసం.. విముక్తి కోసం వామపక్ష ఉద్యమాలకు ఊపిరులు ఊదిన గడ్డ ఇది. నా జననీ జగిత్యాల గడిచిన ఎనిమిదేండ్లుగా కొత్త రూపు దిద్దుకొంటున్నది. ఇక్కడి జనుల చిరకాల వాంఛ తీరి ప్రత్యేక జిల్లాగా అవతరించింది. అందివచ్చిన అవకాశాలను వినియోగించుకొంటూ సంక్షేమం, అభివృద్ధికి ప్రతిరూపంగా నిలుస్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనిమిదేండ్లుగా సాగిస్తున్న కృషి మూలంగా జగిత్యాల జిల్లా నేడు దేశంలోనే గొప్ప వ్యవసాయిక జిల్లాగా మారింది.కలలో కూడా ఊహించని స్థాయిలో నీటి పారుదల సౌకర్యం లభించి, అన్నం గిన్నెగా రూపాంతరం చెంది ంది. సంక్షేమ పథకాలు, అభివృద్ధి వ్యూహాలతో జగిత్యాల జిల్లా ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నది. ఒకవైపు పరిశ్రమల స్థాపనకు కృషి, మరో వైపు వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపనకు జరుగుతున్న ప్రయత్నం జగిత్యాల ప్రజల్లో మనోల్కస్థైర్యాన్ని, నూతనోత్సాహాన్ని నింపుతున్నది. నిరుద్యోగులకు చేయూత ఇవ్వడానికి స్టడీ సర్కిల్స్ ఏర్పాటయ్యాయి. వివిధ కళాశాలల మంజూరుతో నాణ్యమైన విద్యకు కేంద్రంగా భాసిల్లుతున్నది. తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధికి ఇదొక మచ్చుతునకగా నిలిచింది. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు, చిత్తశుద్ధికి, పరిపాలనా సామర్థ్యానికి జగిత్యాల ఒక ప్రతీక.తెలంగాణ అంతటి మాదిరిగానే జగిత్యాలలో కూ డా ఒకనాడు నెర్రలు బారిన నేలలు, నోళ్లు తెరిచిన బావులు ఉండేవి. పాతాళం చేరిన భూగర్భ జలాలతో జగిత్యాల తల్లడిల్లింది. ఎనిమిదేండ్ల కిందటితో పోల్చి తే ఏకంగా 1.10 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగిం దంటే జగిత్యాల వ్యవసాయానికి ఎంతగా కీలకంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. 2014లో 2,59, 255 ఎకరాల్లో సాగు విస్తీర్ణం ఉంటే ఈ ఏడాది 3,69, 653 ఎకరాలకు సాగు వృద్ధి చెందింది. 2014 లో 1,38,502 ఎకరాల్లో వరి పంట సాగైతే ఈ ఏడాది 3,01,820 ఎకరాలకు విస్తరించింది. జగిత్యాల నిండు కుండ లాంటి చెరువులతో సస్యశ్యామలమైంది.

పోచంపాడు తలాపునే ఉన్నా చివరి భూములకు నీరు అందకపోయేది. ఇప్పుడు ప్రభుత్వం రూ. 1960 కోట్ల వ్యయంతో ఎస్ఆర్ఎస్పీ పునరుజ్జీవ పథకం రూపొందించింది. రివర్స్ పంపింగ్ ప్రాజెక్టు పంటలకు నిండుగా నీళ్లను అందిస్తున్నది. వరద కాలువలకు తూములు పెట్టి, తాంబాలంలా మారిన దా దాపు 700 చెరువులను మిషన్ కాకతీయ పథకంతో గంగాళంలా మార్చింది. నేడు జిల్లాలో ఏ మూల చూసినా భూగర్భ జలాలు సగటున నాలుగు నుంచి ఐదు మీటర్ల పైకి ఉబికి వచ్చాయి. ఎక్కడ చూసినా జల సవ్వడులు వినిపిస్తున్నాయి. బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టును ఆధునీకరించేందుకు దాదాపు రూ.100 కోట్ల కేటాయింపు జరిగింది. రోళ్లవాగు సామర్థ్యాన్ని 0.25 టీఎంసీల స్థాయి నుంచి ఒక టీఎంసీ స్థాయికి పెంచేందుకు ఆధునీకరణ పను లు వేగంగా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయి తే జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల్లో దాదాపు పాతిక వేల ఎకరాల్లో పంట స్థిరీకరణ జరుగుతుంది.జగిత్యాల ప్రజల చిరకాల కోరిక జిల్లా ఏర్పాటుతో తీరిపోయింది. అయితే కేసీఆర్ అక్కడితో వదిలివేయకుండా జిల్లా ప్రజలు గర్వపడే రీతిలో రూ.100 కోట్ల వ్యయంతో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్)ను నిర్మించారు. ఇది ప్రజల సౌకర్యం కోసమే కావచ్చు. కానీ ప్రజలు దీనినొక స్వాభిమాన సూచికగా భావించి గర్వపడుతున్నారు.20 ఎకరాల్లో జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నిర్మించాలని ప్రభుత్వం 2017లో నిర్ణయించింది. ఎనిమిది ఎకరాల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి క్యాంపు కార్యాలయాలను నిర్మించారు. జీ ప్లస్ 2 పద్ధతిలో 19,300 చదరపు అడుగుల విస్తీర్ణంలో జిల్లా స్థాయి అధికారుల గృహ సముదాయాలను నిర్మించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్, రెవెన్యూ అధికారుల క్యాంపు కార్యాలయాల నిర్మాణం ఇప్పటికే జరిగిపోయింది. ప్రస్తుతం కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఆయా క్యాంపు కార్యాలయాల నుంచే విధులను నిర్వర్తిస్తున్నారు.జగిత్యాల కీర్తి కిరీటంలో మరో కలికితురాయి వైద్య కళాశాల. జగిత్యాల జిల్లా ప్రజలు తమకు వైద్య కళాశాల లభిస్తుందని కలలో కూడా ఊహించలేదు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ మెడికల్ కాలేజీని మంజూరు చేయడంతో పాటు, దానికి రూ.119 కోట్ల వ్యయంతో నూతన భవన నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఇప్పటికే దాదాపు 29 కోట్ల రూపాయలతో తాత్కాలిక భవనంలో మెడికల్ కాలేజీని, దానికి అనుబంధంగా 370 పడకల ఆసుపత్రిని సైతం ఏర్పాటు చేశారు. 150 మంది విద్యార్థులతో మొదటి బ్యాచ్ ఎంబీబీఎస్ తరగతులు ఈ ఏడాది నవంబర్ 15 నుంచి ప్రారంభమయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా ప్రజల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సౌకర్యాలు ఏర్పా టు చేస్తున్నారు. ఇందులో భాగంగా జగిత్యాల, కోరు ట్ల, ధర్మపురి నియోజకవర్గ కేంద్రాల్లో దాదాపు వందలాది మంది కిడ్నీ రోగులకు ఉచితంగా డయాలసిస్ అందించే కేంద్రాలను ఏర్పాటు చేశారు. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లోని దవాఖానల స్థాయిని వంద పడకలకు, ధర్మపురి హాస్పిటల్ స్థాయిని 50 పడకలకు పెంచారు. విద్యారంగ అభివృద్ధికీ ప్రభుత్వం పలు చర్యలు తీసుకోవడం పట్ల ఇక్కడి ప్రజల్లో హర్షం వ్యక్తమవుతున్నది. బీసీ స్టడీ సర్కిల్, ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగులకు చేయూత లభించింది. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి పరిధిలో స్థానిక విద్యార్థుల ప్రయోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం 12 గురుకులాలను ఏర్పాటు చేసింది. పారిశ్రామిక రంగాన్ని వృద్ధి చేయడంలోనూ రాష్ట్ర ప్రభుత్వ కృషి ప్రశంసనీయమైనది. రూ.15 కోట్ల వ్యయంతో లక్ష్మీపూర్ గ్రామ పరిధిలో విత్తన శుద్ధి కేంద్రం ఏర్పాటవుతున్నది. ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని వెల్గటూర్ మండలంలో ప్రఖ్యాతి గాంచిన క్రిభ్‌కో కంపెనీతో సంయుక్తంగా ఇథనాల్ పరిశ్రమను ప్రారంభించడానికి అడుగులు పడ్డాయి. ఈ పరిశ్రమ ద్వారా 7 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని వినియోగించుకోవడంతో పాటు లక్షలాది ఎకరాల్లో పండించిన వంట గడ్డిని, దొడ్డు బియ్యాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కలుగుతుంది. అట్లనే 1400 మంది యువకులకు ఉద్యోగాలు లభిస్తాయి. మరో రెండువేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి. ఇతర పరిశ్రమల ద్వారా కూడా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. జిల్లా పారిశ్రామిక అభివృద్ధిలో ఇదొక భాగం మాత్రమే.ప్రజల సౌకర్యం కోసమైనా, పారిశ్రామికాభివృద్ధికైనా రహదారులు కీలకమైనవి. రాయికల్ మండలంలోని బోర్నపల్లి, నిర్మల్ జిల్లాలోని చిన్న బెల్లాల మధ్య గోదావరి నదిపై దాదాపు కిలోమీటర్ పొడవున రూ.70 కోట్ల వ్యయంతో వంతెనను నిర్మించడంతో పూర్వ ఆదిలాబాద్ జిల్లా, పూర్వ కరీంనగర్ జిల్లా మధ్య రవాణా సౌకర్యాలు మెరుగయ్యాయి. ప్రజలకు దూరాభారం తప్పింది. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రూపొందించినదే డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం. ఈ పథకంలో భాగంగా జిల్లా కేంద్రం చేరువలోని నూకపల్లిలో 4000 గృహాలు మంజూరయ్యాయి. వీటి నిర్మాణం సాగుతున్నది.జగిత్యాలలో ఎటు చూసినా అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయి. రూ.40 కోట్ల వ్యయంతో ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో సమీకృత పోలీసు భవనం నిర్మితమవుతున్నది. రూ.20 కోట్లతో మాతా శిశు కేంద్రం ఏర్పాటు మరో విశేషం. జగిత్యాల జిల్లా కేంద్రానికి చేరువలోని చల్గల్ గ్రామంలో లక్ష చదరపు అడుగుల మామిడి మార్కెట్ ఏర్పాటు కావడంతో మామిడి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరింది. జగిత్యాల మామిడి పండ్లు నాణ్యంగా ఉంటాయి. ఉత్తర భారత దేశానికి జగిత్యాల మామిడి పండ్లు ఎగుమతి చేసేందుకు రైతులకు మహదావకాశం లభించింది. పొలాసలోని వ్యవసాయ కళాశాలకు ఆధునిక సదుపాయాలు కల్పించడానికి 15 కోట్లతో కొత్త భవనం నిర్మితమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ స్థానిక పరిపాలన మీద ఎంతో దృష్టి పెట్టారనేది తెలిసిందే. స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వడంతో పాటు విధులు అప్పగించడం సత్ఫలితాలను ఇస్తున్నది. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి మున్సిపాలిటి అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.50 కోట్లు సమకూర్చింది. వాటి వినియోగంతో పట్టణాల్లో రూపురేఖలు మారాయి. జగిత్యాలలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. మరోవైపు జగిత్యాల శివారులోని దరూరు నుంచి చల్గల్ మీదుగా ఎప్పుడో సిద్ధమైన రోడ్డు పాలకుల నిర్లక్ష్యంతో అందుబాటులోకి రాలేదు. తెలంగాణ వచ్చిన వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని రైల్వే అధికారులతో మాట్లాడి రాకపోకలకు సిద్ధం చేసింది. ఇప్పుడు అదే రోడ్డును నాలుగు వరుసలుగా అభివృద్ధి చేస్తున్నది. కొత్తగా రాయికల్, బీర్ పూర్, ఇబ్రహీంపట్నం మండలాలు ఏర్పాటయ్యాయి. ఇటీవల భీమారం మండలం కూడా ఏర్పాటయింది. దీంతో పరిపాలన సౌలభ్యం మరింత పెరిగింది. ప్రజల దగ్గరికి ప్రభుత్వం చేరింది.జగిత్యాలలో రైల్వే స్టేషన్ మొక్కుబడిగా ఉండేది. కానీ నిజామాబాద్ ఎంపీగా కవిత ఉన్నపుడు కరీంనగర్ మీదుగా ముంబై రైలు ప్రారంభానికి చొరవ తీసుకున్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. మల్యాల, జగిత్యాల, మేడిపల్లి, కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాల ప్రజలకు ముంబై నగరంతో బంధుత్వాలు ఎక్కువ. అందువల్ల అనతి కాలంలోనే ఈ రైలుకు ప్రజల నుంచి ఆదరణ పెరిగింది.

## ఇంటింటికి తిరిగి చెక్కులు పంపిణీ చేసిన జడ్పీటీసీ దిరిశాల ప్రమీల..



తల్లాడ, డిసెంబర్ 11 (ప్రజా పాలన న్యూస్) తల్లాడ మండలంలో జడ్పిటిసి దిరిశాల ప్రమీల ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హైదరాబాదులో ఉండటంతో ఆయన మంజూరు చేయించిన చెక్కులను ఎమ్మెల్యే సండ్ర ఆదేశాల మేరకు మండలానికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జడ్పిటిసి దిరిశాల ప్రమీల చేతులమీదుగా పంపిణీ చేశారు. మండలంలోని కుర్ణవల్లి, కలకోడిమ, బసవపురం, రామానుజవరం, కేశవాపురం, లక్ష్మీపురం, ముద్దునూరు, తదితర గ్రామాల్లో ఆమె ఇంటింటికి తిరిగి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ చెక్కులను పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, సర్పంచులు ఐలూరి లక్ష్మి, వనిగండ్ల అలేఖ్య, శీలం కోటారెడ్డి, ఎంపీటీసీలు రావూరి పద్మా, ఆదూరి వెంకటేశ్వర్లు, కురవల్లి సొసైటీ చైర్మన్ ఐలూరి ప్రదీప్ రెడ్డి, ఎంపీటీసీలు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీబెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ గా ఆమానుల్లాకాన్ నియామకం: పెద్దపల్లి పార్లమెంటరీ అధ్యక్షుడు సంజయ్ కుమార్



బెల్లంపల్లి డిసెంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా అమ్మానుల్లాకాన్ను నియమించినట్లు ఆ పార్టీ పెద్ద పెల్లి పార్లమెంటరీ అధ్యక్షుడు సంజయ్ తెలిపారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, బెల్లంపల్లి నియోజవర్గ టిడిపి పార్టీ కన్వీనర్ గా ఆమానుల్లాఖాన్ను నియమించినట్టు తెలిపారు. ఈ 21న చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఖమ్మం లో జరిగే బహిరంగసభ ను విజయవంతం చేయాలని, గడప గడపకు టిడిపి ప్రజల కోసం పనిచేస్తుందని తెలియజేస్తూ టిడిపి పార్టీని బలోపేతం చేయడానికి, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమం లో టిడిపి పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దపల్లి సత్యనారాయణ, టి, మణిరాం సింగ్, చింతల రమేష్, పాండే, పలువురు మహిళా కార్యకర్తలు , నాయకులు, పాల్గొన్నారు.

## కారులో కలవరం...

హైదరాబాద్, డిసెంబర్ 11:మునుగోడు ఉపఎన్నిక, ఎమ్మెల్యేల కొనుగోలు కేసు, ఐటీ, ఈడీ దాడులు నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా జరిగాయి. ఇటీవల షర్మిల రాజకీయం మరో మలుపు తిప్పింది. ఇలాంటి రాజకీయ రచ్చ నడుస్తుండగానే..టీఆర్ఎస్‌లో సొంత రచ్చ కూడా ఎక్కువైంది. ఆ మధ్య ఈ ఆధిపత్య పోరు బాగా కనిపించింది. ఆ తర్వాత మునుగోడు ఉపఎన్నిక నేపథ్యంలో కాస్త కనబడలేదు.మళ్ళీ ఇప్పుడు రచ్చ షురూ అయింది. తాజాగా మంత్రి నిరంజన్ రెడ్డి, జెడ్పీ ఛైర్మన్ లోక్ నాథ్ రెడ్డిల మధ్య మాటల యుద్ధం నడిచింది. నిధుల ఖర్చు వ్యవహారంలో ఇరువురి మధ్య వార్ నడిచింది. ఇక ఎప్పటిలాగానే స్టేషన్ ఘనపూర్ స్థానంలో ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిల మధ్య రచ్చ జరిగింది. దళితబంధు పథకం విషయంలో కడియం..పరోక్షంగా రాజయ్యపై విమర్శలు చేశారు. కొందరు ప్రజాప్రతినిధులు..సొంత బంధువులకు, డబ్బులు ఇచ్చిన వారికే దళితబంధు ఇస్తున్నారని ఫైర్ అయ్యారు.దీనికి రాజయ్య కౌంటర్ ఇస్తూ..కొందరు నేతలు చిల్లర మాటలు మాట్లాడుతున్నారని, అవన్నీ పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఇలా వీరి మధ్య రచ్చ నడుస్తోంది. అటు మహేశ్వరంలో మంత్రి సబితా, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిల మధ్య వార్ నడుస్తోంది.ఇదిలా ఉంటే కొల్లాపూర్‌లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు.




మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944


# రైతుల పాలిట ధరణి శాపం

నిజామాబాద్, డిసెంబర్ 11:తెలంగాణా ప్రభుత్వం ప్రతిస్తాత్మకంగా తీసుకున్న రైతు శేయస్సు కోసం,ధరణివెబ్ సైట్ ను రూపొందించింది. కాని అధికారుల తప్పిదం వల్లనో సాంకేతిక లోపల వల్లనో కాని రైతుల పాలిట శాపంగా తయారైంది ధరణి.ఒక్కరి భూమి కనిపించడం లేదని,మరొక్కరు రైతు బందు ఇవ్వడం లేదని,ఇంకొక్కరు మాకు పట్టా పాస్ బుక్ ఇవ్వడం లేదని,ఈల చెప్పుకుంటూ పోతే సంతడంత చిట్టా ఉంటుంది రైతుల భాధలుఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని వ్యవసాయ భూముల జాబితా తయారీలో అధికారుల తప్పిదం హక్కుదారుల పాలిట శాపంలా మారింది. ఏ మాత్రం సంబంధం లేకున్నా పలు భూములను అనుమతి లేని జాబితాలో చేర్చుతున్నారు మండల రెవెన్యూ కార్యాలయంలో పని చేసే అధికారులు.దీంతో భూమి బదలాయింపు జరగట్లేదు.ఐతే భూములకు సంబందించిన రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్తే తమకు సంబంధం లేదని, సబ్ రిజిస్ట్రార్‌ను సంప్రదిస్తే రెవెన్యూ అధికారులను కలవాలని దాటవేస్తున్నారు. ఫలితంగా పట్టాదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.ధరణి పోర్టల్ అందుబాటులోకి తెచ్చిన సమయంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూములను వేర్వేరుగా విభజించారు. రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్‌ల వద్ద ఉన్న అనుమతి లేని జాబితాను ధరణిలో నమోదు చేశారు. ఆసమయంలో చాలా వరకు పొరపాట్లు జరిగినట్లు తెలుస్తోంది.నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్ సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో వ్యవసాయ భూమి ఎక్కువగా ఉంది. నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోనే వందల్లో బాధితులు ఉన్నారు. నవీపేట్, నిజామాబాద్ రూరల్, డిచ్‌పల్లి, మాక్లూర్ పరిధిలోని వందలాది మంది రైతులు నిషేధిత జాబితాలోని తమ భూమిని మార్చుకొనేందుకు తహశీల్దారు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం, నవీపేట్ మండలల్లో రైతు తన అవసరాల కోసం పొలం విక్రయించడానికి ఎకరాకు రూ.20 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చేసుకుందామనే సమయంలో అనుమతి లేని జాబితాలో ఉన్నట్లు తెలిసింది. నెల రోజులుగా సమస్య తీరకపోవడంతో చివరగా ఒప్పందం రద్దు చేసుకొన్నాడు.ఐతే ఆ నిషేదిత భూముల నుండి తొలగించుకునేందుకు నానా కష్టాలు పడ్డాడు.మరోవైపు నిషేధిత జాబితాలో ఉన్న భూములను తొలగించుకునేందుకు భూమి హక్కుదారులకు ఇక్కట్లు తప్పట్లేదు. ఇందుకోసం తమ సర్వే నంబరు పరిధిలోని హక్కుదారుల వివాదం స్టే ఉత్తర్వులు గానీ, ప్రభుత్వ భూమి కాదు అని ప్రత్యేకంగా చూపించాల్సి వస్తోంది. దీనికి రోజులు,సంవత్సరాల తరబడి సమయం పడుతోంది.ప్రభుత్వం లేదా కోర్టుపరంగా వచ్చిన ఉత్తర్వుల ఆధారంగా పట్టా భూములను అనుమతి లేని జాబితాలో చేరుతున్నారు కొందరు అధికారులు.అసైన్డ భూములకు ప్రభుత్వం ప్రత్యేకంగా చిట్టా(22ఏ రిజిస్టరు)ను ఉంచింది. అయినప్పటికీ ఇందులో పొందుపర్చిన ప్రత్యేక 'బై'(పార్ట్‌లీ) నంబర్లను పరిగణనలోకి తీసుకోలేదు. ఒక సర్వే నంబరులో ఉన్న బై నంబర్ల మొత్తాన్ని కూడా ధరణిలో అనుమతి లేని జాబితాలోకి చేర్చారు. ఐతే ఇప్పుడు ఇదే పెద్ద తలనొప్పిగా మారింది. నిషేధిత జాబితాను సవరించేందుకు తమకు కొత్త కష్టాలు వచ్చి పడుతున్నాయని స్థానికంగా ఉన్న ఓ మండల తహసీల్దారు చెప్పుకొచ్చారు.ఓ గ్రామంలోని సర్వే నంబరులో మొత్తం ఆరెకరాల భూమి ఉంది. గతంలో రియల్టర్లు కొంతభూమిని నాన్ లేఅవుట్ ప్లాట్లుగా మార్చి అమ్ముకున్నారు. 2019లో ఈ భూమిలోని గుంట స్థలంపై వివాదం నడిచి కోర్టు నుంచి స్టే ఉత్తర్వులు జారీ అయ్యాయి. అనంతరం అధికారులు మొత్తం భూమిని నిషేధిత జాబితాలోకి మార్చారు. ఫలితంగా మిగతా భూమిపై హక్కుదారులు లావాదేవీలు చేసుకొనే వీలు లేకుండా పోయింది:అనుమతి లేని జాబితాలో భూమికి సంబంధించి దస్త్రాలు చూస్తున్నాం. ఇందులో భాగంగా సేత్వార్, వసూలు బాకీ, క్లాసర్ రిజిస్టర్, కాసుల పహాణీ పరిశీలిస్తున్నామని. సర్వే నంబర్‌లో ఉన్న భూమికి సంబంధించి పట్టా ఉందా లేక ప్రభుత్వ భూమా అనేది చూస్తున్నమని, అనుమానం ఉంటే తహసీల్దార్ క్షేత్రస్థాయిలో వెళ్లి చూస్తారు. తహసీల్దార్, ఆర్డీవోలతో వేసిన కమిటీ వాటిని పరిశీలించి కలెక్టర్‌కు నివేదిస్తారు. పాత రికార్డుల ప్రకారం పట్టా భూమి అని తేలితే.. ధరణిలో ప్రభుత్వ భూమి అని తొలగిస్తామని సంబందిత అధికారులు చెపుతున్నారు సామాన్య ప్రజలకు కష్టాలు రాకుండా ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వెబ్ సైట్ లో ఉన్న పొరపాట్లను సరిదిద్ది అందరికి తమ భూమి అందే విధంగా జిల్లా అధికార యంత్రంగా చూడాలి కోరుకుందాం

# స్కూళ్లలో టీచర్ల కొరత

నిజామాబాద్, డిసెంబర్ 11: ఏ పాఠశాలలో చుసిన కిటకిటలాడుతున్న విద్యార్థులు.కాని పాఠలు చెప్పే మాస్టర్లు మాత్రం అరకొర.కరోనతో గట్టేక్కక ప్రయివేటు వైపు ఆసక్తి చూపని విద్యార్థుల తల్లిదండ్రులు. ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం సరైన చొరవ చూపడం లేక అవస్తలు పడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు.ఉపాధ్యాయులు.ఏదేమైనా కరోనతో మనవ బతుకు చిత్రం మారిందని చెప్పాలి. పాఠలు చెప్పే ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది.ఉపాధ్యాయ స్థానాల లెక్క తేలింది. ఇక భర్తీనే మిగిలింది. జిల్లాల పునర్విభజన అనంతరం బదిలీలు ఆగిపోయాయి. సొంత జిల్లాలకు తిరిగి చేరుకోవాలని ఉపాధ్యాయులు ఆశతో నిరీక్షిస్తున్నారు. కొత్త జిల్లాల వారీగా ఉపాధ్యాయులను కేటాయించాలని ప్రభుత్వం భావిస్తుండటంతో పోస్టుల వివరాలను జిల్లా విద్యాధికారులు సిద్ధం చేశారు. దీనిపై ఇటీవల డీఈవో, ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల యాజమాన్యాల వారీగా జిల్లాకు మంజూరైనవి, ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఖాళీగా ఉన్న పోస్టుల లెక్కలను అధికారిక వెబ్ సైట్ లలో ఉంచారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సుమారు 1500లకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లలో 1708 స్కూల్ లలలో 5114 మంది టీచర్లు పని చేస్తున్నారు.ప్రభుత్వం నుండి అవసరం ఉన్నవి మంజూరు అయినవి 5898 ఐతే 784 ఖాళీలు ఉన్నాయని ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ లో ప్రభుత్వమే చెపుతుంది.మరోవైపు కామారెడ్డి జిల్లాలో మొత్తంగా 1257 పాఠశాలలు ఉన్నాయి.అందులో పని చేస్తున్న సిబ్బంది 3699 కాగా ,మంజూరు అయిన సిబ్బంది 4941, ఐతే ఇంకా 1242 మంది ఉపాధ్యాయులు అవసరం ఉన్నట్లు అధికారిక వెబ్ సైట్ లో చెపుతున్నారు.కాని పేద ప్రజలకు విద్యను చెప్పేందుకు ఉపాధ్యాయుల కొరతను అధిగమించాలంటే నియామకాలు ఐన చేపటాలి విద్య వాలంటర్ లను నియమించలని కోరుతున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 2017లో టీఆర్‌టీ నిర్వహించింది. వీటి భర్తీనే మొన్నటి వరకు కొనసాగింది. అదే సంవత్సరం ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 25 వేల– 35 వేల వరకు పోస్టులు భర్తీ చేస్తామని చెబుతున్నా ఆచరణలో అమలు కావడం లేదు. గతేడాది డిసెంబరులో నెల రోజుల్లో చర్యలు చేపడతామని సర్కారు ప్రకటించింది. 11 నెలలు గడిచినా అతీగతీ లేదు. ఈసారైనా నియామకాల ప్రక్రియ చేపట్టాలని నిరుద్యోగ అభ్యర్థులు కోరుతున్నారు.బైట్స్ :ఎండ్ వాయిస్ :ఏదేమైనా పేద వాణి చదువులు అటకేక్కే విధంగా ప్రభుత్వం చేస్తున్న చర్యలను చూస్తే అద్దం పట్టినట్లు కనిపిస్తుందని, ఇకనైన బడుగు బలహీన పేద మధ్య తరగతి జీవితాలు అభ్యున్నతి చెందాలంటే విద్యనే అన్నిటికి మూలం అనే విధంగా మన ప్రభుత్వం తీర్చి దిద్దాలని మన కోరుకుందాం.ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయులను నింపాలని ఆశిద్దాం.

## త్వరలో సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభం దిశగా చర్యలు: జిల్లా కలెక్టర్ భారతి హొళ్లికేరి



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 11, ప్రజాపాలన :జిల్లాలో నిర్మిస్తున్న కలెక్టరేట్ భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భారతి హొళ్లికేరి అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ దంపతులు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్, ట్రైనీ కలెక్టర్ గౌతమి, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కుమార్ దీపక్, డి.సి.పి. అఖిల్ మహాజన్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలోనే సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించి అన్ని ప్రభుత్వ శాఖల సంబంధిత సేవలను ఒకే చోట ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ సేవలను సులభతరం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాల ద్వారా అన్ని ప్రభుత్వ శాఖల సేవలు ఒకే చోట లభ్యమవుతాయని, అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే ప్రదేశంలో అందుబాటులో ఉండడంతో ప్రజలకు వ్యయ ప్రయాసలు తగ్గడంతో పాటు సమస్యల పరిష్కారం, సేవలు వేగవంతంగా అందుతాయని తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న సమీకృత కలెక్టరేట్ భవనాన్ని త్వరలోనే ప్రారంభించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




జై భీమ్
మీరెంతో మీకంత - మేమెంతో మాకంత
రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన
ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు
అందువల్ల
అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే...
అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన
రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా
విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల
తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న
1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు
మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com
వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?
శివ భాగ్యరావు బహుజన్, IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 12, డిసెంబరు 2022

## దేశ రాజకీయాల్లో తెలంగాణ పొద్దు

దేశంలో ఉద్యమాల గడ్డ తెలంగాణ పొద్దు ఉదయించింది. జయ జయధ్వానాల మధ్య తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా(బీఆర్ఎస్) రూపాంతరం చెందింది. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో, అదే పట్టుదలతో, అదే ధైర్యంతో భారత దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడానికి బీఆర్ఎస్ పయనమైంది. దేశానికి పట్టిన చెదలును వదిలించడానికి తెలంగాణ పోరాట యోధుడు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రణ నినాదం చేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడినట్టే భారత దేశ ఔన్నత్యాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు హస్తిన దిశగా కదిలారు. భారతీయుల హృదయాలను తట్టి లేపి దేశ రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతున్నారు కేసీఆర్. చరిత్ర సృష్టించటం, చరిత్రను తిరగరాయడం రెండూ తెలంగాణ మట్టికే సాధ్యం. ఒకప్పుడు రాదు రాదన్న తెలంగాణను పట్టుబట్టి సాధించుకున్న మొండితనం ఈ నేలది. ఈ నేలమీద పుట్టిన కేసీఆర్ అదే మొండితనంతో దేశ రాజకీయాల్లోకి అడుగు పెడుతుండడాన్ని దేశం యావత్తు గమనిస్తున్నది. దేశాన్ని సక్కని తోవలో పెడతారని ఆశించి బీజేపీ చేతిలో అధికారాన్ని పెడితే దేశ సంపదను ఊడ్చేసి కార్పొరేట్ గద్దలకు అమ్మేస్తున్నా రు. ఇదేమని ప్రశ్నిస్తున్న వారిపై ఈడీ, సీబీఐ లతో దాడులు చేపిస్తున్నారు. జాతి సంపద కొందరి దగ్గరే పోగు పడటం శ్రేయస్కరం కాదు. కానీ కేంద్రం కార్పొరేట్లకే రుణాలు మాఫీ చేస్తూ వారిని మరింత ధనికులుగా మారుస్తున్నది. బ్యాంకులకు వందల కోట్ల రూపాయలు ఎగగొట్టినా వారిని అడిగే దిక్కు ఉండదు. అదే ఒక రైతు తీసుకొన్న కొన్ని వేల రూపాయల రుణాన్ని తీర్చకపోతే ఇంటికి తాళం వేసి పరువు తీస్తారు. ఇలా ఉంది కేంద్ర ప్రభుత్వ తీరు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సమస్యలను పట్టించుకోవడం లేదు. ఆ పార్టీకి అభివృద్ధి చేయడం చేతగాక మత విద్వేషాలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్నది. దేశంలో నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నది. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నది. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ, దేశ ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చిన కేంద్రంలోని బీజేపీ సర్కారుపై దేశ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బ తీసి, దేశానికి మతమనే క్యాన్సర్‌ను అంటించిన బీజేపీ హిందుత్వ వాదాన్ని అసహ్యించుకుంటున్నారు. దేశ భవితను మార్చే పార్టీ కోసం, నాయకుడి కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశ సమస్యలపై మేథో మథనం జరగాలి. బీజేపీ పాలనకు చరమ గీతం పాడి ప్రజా సంక్షేమాన్ని అందించే పాలన కావాలి. ఈ సమయంలోనే కేంద్రంలోని బీజేపీ దుర్మార్గ పాలనను అంతం చేసి దేశాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుకు వచ్చారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో..ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైంది. దీన్ని సహించలేని కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా చేసుకున్నారు. ఇందు కోసం ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ ఉప సభాపతి పదవికి, శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిని(టీఆర్ఎస్) స్థాపించారు. మేధావులు, సామాన్యులు, సబ్బండ వర్గాలను తన ప్రసంగాలతో చైతన్య పరిచారు. అందరితో కలిసి నిరంతర ఉద్యమం సాగించారు. తెలంగాణ ప్రజల ఉద్యమానికి కేంద్రం దిగి వచ్చింది. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు స్పందించి 2009 డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటుపై అధికారిక ప్రకటన చేసింది. కానీ ఆ తర్వాత ఆ నిర్ణయం నుంచి వెనక్కి మళ్లేందుకు శతవిధాల ప్రయత్నించింది. కానీ తెలంగాణ ప్రజల చైతన్యం, కేసీఆర్ వ్యూహాలు కేంద్రం మెడలు వంచాయి. టీఆర్ఎస్(బీఆర్ఎస్) పార్టీ సారథ్యంలో ప్రజల నిర్విరామ పోరాటం ఫలితంగా ఐదేండ్ల తర్వాత 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించింది. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన టీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రజలు ముఖ్యమంత్రిగా పట్టం కట్టారు. ఈ ఎనిమిదేండ్లలో కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేసింది. ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించింది. ఇదే సమయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపైనా, బీఆర్ఎస్ పార్టీపైనా కక్ష గట్టింది. విభజన హామీలు నెరవేర్చకుండా, ఇవ్వాల్సిన నిధులు, ప్రాజెక్టులు ఇవ్వకుండా రాష్ట్రాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నది. మరోవైపు దేశంలోని బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టేందుకు కేంద్రంలోని బీజేపీ సర్కారు ప్రయత్నిస్తున్నది. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బ తీస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నది. అస్తవ్యస్త పరిపాలనతో దేశ ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించింది. మత విద్వేషాలను ఎగదోస్తూ ప్రజల మనస్సుల్లో విద్వేష బీజాలు నాటుతున్నది. ఇలాంటి దుర్భర పరిస్థితులను రూపు మాపి భారతావని భవితను తీర్చిదిద్దడానికి కేసీఆర్ సిద్ధమయ్యారు. రాజకీయాలనేవి అధికారం కేంద్రంగా కాకుండా ప్రజలు కేంద్రంగా సాగాలని రాజకీయ పార్టీలు, ప్రజలకు తెలిపారు. దేశాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చి దేశ రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. బీజేపీ పాలనతో ఇబ్బంది పడుతున్న దేశ ప్రజలకు విముక్తి కల్పించేందుకు, మోదీ-షా ద్వయం నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా కేసీఆర్ సమర శంఖం పూరించారు. దేశం కోసం, రైతుల కోసం బీజేపీని, మోదీని తరిమి కొట్టాలని పొలి కేక పెట్టారు. తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడినట్టే ఉద్యమ పంథాలో దేశం కోసం అందరూ కలిసి నడవాలని కోరుతున్నారు. బీజేపీ ముక్త భారత్‌ను సాధించాలని ఆకాంక్షిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల 26 రాష్ట్రాల రైతులతో, మేధావులతో, రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కేసీఆర్ సమాలోచనలు చేశారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్న కేసీఆర్ దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను రూపొందించారు. వాటి గురించి దేశ ప్రజలకు వివరించి వారిని చైతన్య వంతులను చేసేందుకు దేశ వ్యాప్త ంగా పర్యటిస్తున్నారు. భారత రాష్ట్ర సమితికి కేంద్ర ఎన్నికల సంఘం ఆమోద ముద్ర తెలిపిన నేపథ్యం లో డిసెంబర్ 9న బీఆర్ఎస్ లక్ష్యాలను దేశ ప్రజలకు వివరించారు. చరిత్ర సృష్టించటం, చరిత్రను తిరగరాయడం రెండూ తెలంగాణ మట్టికే సాధ్యం. ఒకప్పుడు రాదురాదన్న తెలంగాణను పట్టుబట్టి సాధించుకున్న మొండితనం ఈ నేలది. ఈ నేలమీద పుట్టిన కేసీఆర్ అదే మొండితనంతో దేశ రాజకీయాల్లోకి అడుగు పెడుతుండడాన్ని దేశం యావత్తు గమనిస్తున్నది. అనతికాలంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపడంతోపాటు అభివృద్ధిని పరుగు పెట్టిస్తున్న కేసీఆర్ పాలన తీరును ప్రజలు గమ నిస్తు న్నారు. అలాంటి సంక్షేమ పాలన కావాలని దేశం యావత్తు కోరుకొంటున్నది. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటం ఫలితంగా నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నాం. కానీ వారు నిలబెట్టిన భారత దేశం నేడు బీజేపీ వల్ల కష్టాల పాలవుతున్నది. బడు గు, బలహీన వర్గాలు ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నాయి. దీని గురించి దేశ ప్రజలందరూ ఆలోచించాలి. ఇప్పుడు మనం మేల్కొకపోతే దేశం పూర్తిగా నష్ట పోతుందని గ్రహించాలి. బీజేపీ సృష్టించిన మత విద్వేషాలు, ద్వేషం, వివక్షత అనే మంటలను ఆర్పేయాలి. మేధావులు, యువత, విద్యావంతులు, ప్రగతిశీల శక్తులన్నీ దేశాభివృ ద్ధి గురించి ఆలోచనలు చేయా లి. దేశంలో గుణాత్మక మార్పు కోసం జరుగుతున్న ఈ పోరాటంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి అండగా నిలిచి ఆయన వెంట నడవాలి.

# భిన్న పార్టీల విజయం, ఓ వెలుగు రేఖ!




ప్రజల్లో సహజ సిద్ధంగా ఉండే ప్రభుత్వ వ్యతిరేకత, గత ఐదున్నర దశాబ్దాలుగా ఎన్నికల ఫలితాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తోంది. అధికార పక్షానికి అది అనేక సమస్యలను సృష్టిస్తోంది. 1967లో భారత జాతీయ కాంగ్రెస్ సర్వాధిపత్యం ముగిసిన తరువాత రాష్ట్రాలలో అనేక ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. ప్రాంతీయ, కాంగ్రేసేతర పార్టీల ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి. కేంద్రంలో కాంగ్రేసేతర ప్రభుత్వాల యుగం 1977లో ప్రారంభమయింది. ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను ఎన్నుకోవడమనేది కేరళలో ఆరంభమయింది. 1990ల నుంచీ రాజస్థాన్, హిమాచల్ప్రదేశ్, ఉత్తర్ప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులో ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పడడాన్ని మనం చూశాము. అయితే ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించి వరుసగా మళ్లీ, మళ్లీ అధికారానికి వచ్చిన సమున్నత నాయకులూ ఉన్నారు. కీర్తిశేషుడు ఎమ్.జి.రామచంద్రన్ అటువంటి వారిలో ఒకరు. ఆయన నేతృత్వంలోని అన్నాడిఎంకె తమిళనాడులో 1977%--%87 సంవత్సరాల మధ్య వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చింది. జయలలిత నేతృత్వంలో కూడా అన్నాడిఎంకె వరుసగా రెండుసార్లు ఎన్నికలలో విజయం సాధించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ 2000 సంవత్సరం నుంచీ వరుసగా ఐదు పర్యాయాలు జయపతాక నెగురవేసింది. గుజరాత్లో 1998 నుంచీ భారతీయ జనతా పార్టీయే అధికారంలో (2002 నుంచి ముఖ్యమంత్రి గానూ, ఆ తరువాత వాస్తవంగా రాష్ట్రాధికారాన్ని చెలాయిస్తున్న నరేంద్ర మోదీ నాయకత్వంలోనూ తిరుగులేని విజయాలు సాధిస్తూ వస్తోంది) ఉన్నది. నిశ్చిత పరిస్థితులలో, నిర్దిష్ట నాయకుల పాలనలో ప్రభుత్వ వ్యతిరేకత అనేది ఒక బలహీనతగా కాకుండా ఒక సానుకూల శక్తిగా పనిచేస్తున్నట్టు కనిపిస్తోంది. ఈ రాజకీయ దృగ్విషయాలను రాజకీయ పరిశీలకులు, సామజిక మనోవైజ్ఞానికులు, ఎన్నికలలో ప్రజలు ఓటు వేస్తున్న తీరు తెన్నులను అధ్యయనం చేసే సెఫాలజిస్టు జాగ్రత్తగా విశ్లేషించవలసిన అవసరమున్నది. ఇటీవల గుజరాత్, హిమాచల్ప్రదేశ్ శాసనసభా ఎన్నికలబీ ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల మీద నా అభిప్రాయాలు, ఆలోచనలు మీతో పంచుకోదలుచుకున్నాను. అవి:

(1) అధికారంలో ఉన్న రాజకీయ పక్షాలు తమ ఐదేళ్ల పాలనలో, తదుపరి ఎన్నికలలో వ్యయాలకు గాను భారీ మొత్తాలలో నిధులు సంచయించుకుంటున్నాయి. రాజకీయ దురంధరులు, పాలనాదక్షులు అయిన కామరాజ్ నాడార్, ఎస్. నిజలింగప్ప, కాసు బ్రహ్మానంద రెడ్డి, ఇఎమ్ఎస్ నంబూద్రిపాద్, హితేంద్ర దేశాయి, వైబి చవాన్, మోహన్లాల్ సుఖాడియా, జ్యోతిబసు మొదలైన వారి పాలనలో అటువంటి వ్యవహారాలు జరిగేవి కావు.

(2) పాలక పక్షాలు ఉద్యోగులు, అధికారులను ముఖ్యంగా పోలీసు సిబ్బందిని తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకునేందుకు సంకోచించడం లేదు. అటువంటి అధికార దుర్వినియోగం సాధారణమై పోయింది. గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్లలో ఈ చట్ట విరుద్ధ తతంగాలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. ఇటీవల ఉత్తర్ప్రదేశ్లోని రాంపూర్ శాసనసభా ఉప ఎన్నికలో పోలింగ్ శాతం ఇంచుమించు 32 కాగా అదే రాష్ట్రంలోని ఖటౌలి శాసనసభా నియోజకవర్గ ఉప ఎన్నికలో పోల్ అయిన ఓట్లు దాదాపుగా 56 శాతంగా నమోదయింది. మెయిన్ పూరి లోక్సభా నియోజకవర్గ ఉపఎన్నికలోనూ 56 శాతం పోలింగ్ నమోదయింది. రాంపూర్లో పోలింగ్ శాతం అతి తక్కువగా ఉండడానికి కారణం పోలీసు దళాల నిర్వాకాలేనని సమాజ్వాది పార్టీ ఆరోపించింది.

(3) తెలివైన, దూరదృష్టి గల రాజకీయ పక్షాలు తమ సంస్థాగత వ్యవహారాలను సమర్థంగా నిర్వహించుకునేందుకు అధునాతన సాంకేతికతలను విరివిగా వినియోగించుకుంటున్నాయి. ఎన్నికల వ్యవహారాల సూక్ష్మ నిర్వహణకు, ముఖ్యంగా పోలింగ్ రోజున అనివార్య కార్యకలాపాల నిమిత్తం బీజేపీ, మరి కొన్ని ఇతర పార్టీలు పోలింగ్ బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకున్నాయి. బీజేపీ అయితే మరో అడుగు ముందుకేసి ఈ సూక్ష్మ నిర్వహణను ఓటర్ల జాబితాలోని ప్రతీ పేజీలో ఉన్న ప్రతీ ఓటరు స్థాయికి విస్తృతపరిచింది. (4) పటిష్ఠ సంస్థాగత వ్యవస్థ ఉన్న పాలక పక్షాలు తమ పార్టీకి 'భౌతిక బలం'ను కూడా సమకూరుస్తున్నాయి. ఎన్నికల సందర్భంలో ఇతర పార్టీల నుంచి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయి. చట్ట సభల సభ్యులు, అపఖ్యాతి పాలయిన బలవంతులు కూడా అధికార పక్షంలో చేరడం సాధారణమైపోయింది. వివిధ ప్రలోభాలకు వారు లొంగిపోతున్నారు. డబ్బుకు ఆశపడని వారెవరు? ధన లాభం కంటే ఎక్కువగా 'క్షమాభిక్ష'ను ఆశించి ఫిరాయింపులకు తెగిస్తున్నారు. తమపై ఉన్న వివిధ కేసుల నుంచి బయటపడేందుకు అధికార పార్టీ పంచన చేరుతున్నారు. ఇది జరిగిన వెంటనే సదరు 'పెద్ద మనుషుల'పై ఉన్న నకల నేరారోపణల దర్యాప్తును ఒక్కసారిగా నిలిపివేయడం జరుగుతోంది!

(5) అధికార పక్షం గత కొద్ది సంవత్సరాలుగా ప్రజల మధ్య చీలికలను సృష్టించేందుకు మతపాచికను ప్రయోగిస్తోంది. ఇది పలు విధాల సంభవిస్తోంది. స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు మతాన్ని నిస్సిగ్గుగా, చతురంగా వాడుకుంటున్నారు. గుజరాత్లో 2012 నుంచి ఇప్పటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థిగా మైనారిటీ వర్గమైన ముస్లింల నుంచి ఒక్క అభ్యర్థినీ నిలబెట్టలేదు. ఉత్తర్ప్రదేశ్లో సైతం ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులలో ముస్లిం మతస్తుడు ఒక్కరూ లేరు. మరి గుజరాత్ జనాభాలో 9.7 శాతం, ఉత్తర్ప్రదేశ్ జనాభాలో 20శాతంగా ఉన్న ముస్లింల నుంచి ఒక్కరినీ తమ అభ్యర్థిగా నిలబెట్టకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? అందునా ఒక జాతీయ రాజకీయ పక్షం ఇలా వివక్షతో వ్యవహరించడం ఎంతవరకు సమంజసం? ముస్లింల అభ్యర్థులను నిలబెట్టకపోవడం ద్వారా ఇతర మత, సామాజిక వర్గాలకు ఒక స్పష్టమైన సందేశాన్ని బీజేపీ పంపింది. ఫలితంగానే ఓటర్లలో మతపరమైన చీలికలు అనివార్యంగా సంభవిస్తున్నాయి. (6) సుపరిపాలన నందించడంలో తమ ఘోర వైఫల్యాన్ని ఉధృత ప్రచారం ద్వారా కప్పిపుచ్చుకునేందుకు అధికార పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ముఖస్తుతి పరాయణులు అయిన పాత్రికేయులు పాలక పక్షానికి అన్ని విధాల తోడ్పడుతున్నారు. స్వతంత్ర మీడియా అనేది పూర్తిగా గతించిన విషయమై పోయింది. ఇప్పుడు మీడియా సంస్థలు (టీవీ చానెల్స్, వార్తాపత్రికలు) పూర్తిగా కార్పొరేట్ కుబేరుల నియంత్రణలో ఉన్నాయి. సామాజిక మాధ్యమాలు స్వేచ్ఛాయుతంగా ఉన్నప్పటికీ నకిలీ వార్తలు, నకిలీ వీడియోలు, పోకిరీ వ్యాఖ్యలతో నిండిపోతున్నాయి.

ప్రస్తావిత అంశాలతో పాటు ఇంకా మన సువిశాల సమాజంలోని వేయిన్నొక్క విషయాలు, మరీ ముఖ్యంగా ప్రతి రాష్ట్ర విలక్షణ చరిత్ర, సంస్కృతి ఎన్నికల ఫలితాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్నాయనడంలో సందేహం లేదు. గుజరాత్, ఉత్తర్ప్రదేశ్లను ఒక విచిత్ర శాంతి, ఒక వింత మౌనం ఆవహించాయని నేను భావిస్తున్నాను. అమెరికా రాజనీతిజ్ఞుడు జాన్ ఎఫ్ కెనడీ చాలా ముందు చూపుతో వ్యాఖ్యానించినట్టు ఆ అసాధారణ పరిణామాలు 'సమాధి ప్రశాంతి బానిస మౌనమా'? కాదనే నేను నిజంగా నమ్ముతున్నాను. భిన్నాభిప్రాయాలను రాజ్య వ్యవస్థ పూర్తిగా అణచివేసింది. మీడియా అయితే వాటికి ఎటువంటి చోటునివ్వడం లేదు. ఇవే ధోరణులు భయగ్రస్త మౌనం, శాంతికి దారితీస్తే?! ఒక రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థగా కాకుండా కేవలం ఎన్నికలు జరిగే ప్రజాస్వామ్య సమాజంగా భారత్ మిగిలిపోయే రోజు ఇంకెంతో దూరంలో లేదు. ఇదొక భయావహ, అనివార్యంగా నిష్ఠుర సత్యం.

గుజరాత్, హిమాచల్ప్రదేశ్ శాసనసభ, ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు విజేతలకు, పరాజితులకు విలువైన పాఠాలు నిర్దేశిస్తున్నాయి. విజేతకు ఒక శక్తిమంతమైన పార్టీ వ్యవస్థ, అంకిత భావంతో పని చేసే కార్యకర్తలు, స్ఫూర్తిదాయక ప్రచారసరళి, సూక్ష్మ నిర్వహణా సామర్థ్యం ఉన్నాయన్నది ఒక ఉమ్మడి పాఠం.

గుజరాత్లో ఒక్క బీజేపీకి మాత్రమే ఈ నాలుగు సానుకూలతలు ఉన్నాయి. తత్ఫలితంగా ప్రభుత్వ వ్యతిరేకతను విజయవంతంగా అధిగమించింది. హిమాచల్ప్రదేశ్లో ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్కు, ఢిల్లీలో ముఖ్య నవాల్దారు ఆమ్ ఆద్మీ పార్టీకి అనుకూలంగా ఆ నాలుగు అంశాలు పని చేశాయి. అధికార పక్షం పట్ల ప్రభుత్వ వ్యతిరేకత వినాశనకరమైనదిగా రుజువు అయింది. ఏ రాజకీయ పక్షం ఎక్కడ గెలిచిందీ, ఎక్కడ ఓడిపోయిందీ అన్న విషయంతో సంబంధం లేకుండా ఒక వాస్తవాన్ని వక్కాణిస్తాను: ఆ మూడు ఎన్నికలలో మూడు భిన్న పార్టీల విజయం దట్టమవుతున్న చీకటి నడుమ సూర్యకాంతిలాంటిది.

# ఎన్నికలు..పాఠాలు..

గుజరాత్, హిమాచల్ప్రదేశ్ శాసనసభ ఎన్నికలతో పాటు వివిధ రాష్ట్రాల్లో ఒక లోక్‌సభ, ఆరు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలు ..వీటికి కాస్త ముందుగా జరిగిన ఢిల్లీ మహానగర పాలక సంస్థ (ఎంసిడి) ఎన్నికలు మొత్తంగా సార్వత్రిక ఎన్నికల వాతావరణాన్ని తలపించాయి. ఢిల్లీలో ఆమాద్మీని, గుజరాత్‌లో బిజెపిని, హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను గెలిపించిన ఓటరు మహాశయులు ఉప సమరంలో రెండు చోట్ల మినహా మిగిలిన అన్ని చోట్లా బిజెపిని తిరస్కరించారు. పదిహేనేళ్ల అవినీతి మరకలతో అభాసుపాలైన బిజెపిని రాజధాని ఓటర్లు ఊడ్చిపడేశారు. గుజరాత్ కంటే ముందే ఎన్నికలు జరిగిన హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఓటర్లు బిజెపిని ఘోరంగా ఓడించారు. అధికార మార్పిడి సాంప్రదాయాన్ని కొనసాగించిన హిమాచల్‌ప్రదేశ్ ఓటర్లు కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యాను అందించారు. హిమాచల్ అసెంబ్లీ 68 స్థానాలుండగా కాంగ్రెస్ 40 సీట్లలో జయభేరి మోగించింది. బిజెపి 25 స్థానాలతో సరిపెట్టుకుంది. గుజరాత్‌లో ఊహించినదానికంటే అధికంగా బిజెపి అఖండ విజయం సాధించింది. అక్రమాల కారణంగా మోర్బీ వంతెన కుప్పకూలిపోయి 135 మంది ప్రాణాలు బలిగొన్నా..గుజరాత్ నమూనా అంతా డొల్ల అని తేలిపోయినా.. అక్కడ కూడా బిజెపినే నెగ్గింది. నింగినంటిన ధరల నియంత్రణకు చేసిందేమిటి? నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గమేదీ? రైతుల ఘోష విన్నదెప్పుడు? పోషకాహార సంగతేమిటీ? మహిళలకు భద్రతేదీ? ఇలాంటి ప్రజా సమస్యలేవీ చర్చకు రానివ్వకుండా బడా కార్పొరేట్ సంస్థల కాసులతో, కార్పొరేట్ మీడియా అండతో ప్రధాని మోడీ గుజరాత్‌లో మాయాజాలం సృష్టించిన మాట వాస్తవం. మైనార్టీలను వేధింపులకు గురిచేసేందుకు ఉద్దేశించిన ఉమ్మడి పౌర స్మృతి, నిరసనకారుల నుంచి నష్టపరిహారం రాబట్టే బిల్లు, మత మార్పిడి వ్యతిరేక బిల్లు తెస్తామనే హామీలను మేనిఫెస్టోలో చేర్చిన బిజెపి పూర్తి మతతత్వ ఎజెండాతోనే గుజరాత్ ఎన్నికల్లో నిలిచి నెగ్గింది. గోద్రా అనంతరం అత్యాచారాలు, హత్యలకు తెగబడి శిక్ష అనుభవిస్తున్న సంఘ్ పరివార్ దుండగులకు క్షమాభిక్ష పెట్టింది కూడా ఈ ఎన్నికల నేపథ్యంలోనే. 182 స్థానాలున్న గుజరాత్ అసెంబ్లీలో 152 చోట్ల గెలుపొందడమే కాకుండా 52.3 శాతం ఓటింగ్ సాధించడం అషామాషీ కాదు. సాంప్రదాయంగా కాంగ్రెస్, బిజెపి మధ్యనే ద్విముఖ పోటీ ఉండే గుజరాత్‌లో ఈ దఫా ఆమాద్మీ పార్టీ రంగ ప్రవేశం చేసి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడం కూడా బిజెపికి బాగా కలిసొచ్చింది. దీంతో కాంగ్రెస్ 17 స్థానాలకు పరిమితమైంది. ఆమాద్మీ పార్టీ 12.9 శాతం ఓటింగ్‌తో 5 స్థానాలు చేజిక్కించుకోవడంతో పాటు జాతీయ పార్టీ హోదాకు చేరుకోవడం గమనార్హం. దేశం వృద్ధి సాధించాలంటే నోట్లపై లక్ష్మీదేవి, గణేష్ చిత్రాలను ముద్రిస్తే చాలు అంటూ ఆమాద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేసిందీ ఈ ఎన్నికల నేపథ్యంలోనే. సంఘ్ పరివార్ సృష్టించిన బలమైన మతపరమైన ఓటు బ్యాంక్‌కు, మోడీ 'గుజరాత్ ఆత్మగౌరవ' నినాదం, ఆప్ చీలిక తోడవ్వడంతో బిజెపిని విజయతీరాలకు చేర్చాయన్నది విశ్లేషకుల మాట. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర గుజరాత్ మీదుగా సాగకపోవడమే కాంగ్రెస్ నాన్చుడు ధోరణికి నిదర్శనం. మోడీ, అమిత్ షా గుజరాత్‌లోనే తిష్టవేసినంతగా ప్రచారం సాగిస్తుంటే రాహుల్ మాత్రం ఒక్క రోజే అక్కడ ప్రచారం చేపట్టడం విడ్డూరం. ఉత్తరప్రదేశ్‌తో సహా ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఒక లోక్‌సభ స్థానం, ఆరు అసెంబ్లీ స్థానాల ఉప సమరంలో బిజెపి తీవ్ర పరాభవం పాలైంది. రెండు చోట్ల మినహా మిగిలిన అన్ని స్థానాల్లోనూ బిజెపి ఓటమి పాలైంది. మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మరణంతో ఉప ఎన్నికలు జరిగిన యు.పి లోని మెయిన్‌పురిలో సమాజ్‌వాదీ పార్టీ ఘనవిజయం సాధించింది.

## ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయ నిధి ఒక వరం: ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల, డిసెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): రూరల్ మండలానికి చెందిన 75 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 17 లక్షల 23 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. వివిధ రోగాలతో శస్త్ర చికిత్సలు చేసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయ నిధి ఒక వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలముకుందం, పిఎసిఎస్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జాన్, హెచ్ సిఎ జిల్లా మెంబర్ దావా సురేష్,ఆత్మ ఛైర్మెన్ రాజిరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి లు, ఉప సర్పంచ్ లు,ప్రజాప్రతినిదులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్ రెడ్డి రంగారెడ్డిని కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించిన కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలిపిన కకుమాను సునీల్



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 11ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్చార్జి మల్ రెడ్డి రంగారెడ్డి ని పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు తుర్కయంజాల్ మున్సిపల్ కౌన్సిలర్ తెలంగాణ పిసిసి సభ్యులు కాకుమాను సునీల్ శుభాకాంక్షలు తెలియజేశారు, రేపు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజృంభిస్తుందని రాష్ట్రంలో ప్రజల సమస్యలు తీర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలకు అందే ఫలం రాష్ట్ర ప్రభుత్వం కార్జేస్తుందని కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పెంచి ప్రజల వద్దకు పాలన చేసే విధంగా కాంగ్రెస్ కృషి చేస్తుందని రైతుల పక్షాన నిలబడి ప్రజల సమస్యలను పైన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని అదేవిధంగా గడప గడపకు కాంగ్రెస్ జెండా అందించే విధంగా రేపు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తుర్కయంజల్ మున్సిపల్ కౌన్సిలర్ తెలంగాణ పిసిసి సభ్యులు కాకుమాను సునీల్ తెలిపారు,

## జొన్నలగడ్డ రామయ్య కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్



బోనకల్, డిసెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత శ్రీనివాస్ మామ జొన్నలగడ్డ రామయ్య ఇటీవల మరణించగా వారి దశాదిన కర్మ కు ఆదివారం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై వారి చిత్రపటానికి పూలమాల తో నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మండల రైతు కన్వీనర్ వేమూరి ప్రసాద్, టిఆర్ఎస్ నాయకులు వెనిగండ్ల మురళి, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కమారుడు సుమంత్ రెడ్డి పెళ్లి నిశ్చితార్థం



మేడిపల్లి, డిసెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి స్వప్న రెడ్డిల కుమారుడు సుమంత్ రెడ్డి పెళ్లి నిశ్చితార్థం కరీంనగర్లోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ నిశ్చితార్థంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ రూట్... వయా గుజరాత్, యూపీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:రెండు రాష్ట్రాలు బీజేపీకి ఆయువుపట్టుగా మారాయి. గుజరాత్, ఉత్తరప్రదేశ్‌ల లో ఇటీవల వెల్లడైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బీజేపీ అఖండ మెజారిటీతో గెలిచి అధికారాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. ఈ రెండు రాష్ట్రాలు ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని భావిస్తున్న బీజేపీకి కీలకంగా మారనున్నాయి. 105 స్థానాలు ఉన్న ఈ రెండు రాష్ట్రాల్లో సత్తా చాటితే అధికారం చేజిక్కించుకోవడం సులువు అని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో రానున్న ఎంపీ ఎన్నికల వరకు ఈ రాష్ట్రాల అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాయి.దేశంలోనే అత్యధిక ఎంపీ స్థానాలున్నా ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 79 ఎంపీ స్థానాలుండగా 2019 ఎంపీ ఎన్నికల్లో 61 స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. దీంతో బీజేపీ రెండో సారి అధికారంలోకి రావడానికి యూపీ ఫలితాలు కీలకంగా మారాయి. గుజరాత్‌లో సైతం 2019 లోక్ సభ ఎన్నికల్లో 26 స్థానాలకు గాను బీజేపీ అన్ని స్థానాల్లో విజయం సాధించి రికార్డు సృష్టించింది. కాగా ఇటీవల జరిగిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 403 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 255 సీట్లలో గెలుపొంది అధికారాన్ని చేజిక్కించుకుంది. 2024లో రానున్న ఎంపీ ఎలక్షన్స్ లో ఈ రెండు రాష్ట్రాల ఫలితాలు బీజేపీకి కీలకంగా మారనున్నాయి. ఇప్పటికే అధికారంలో ఉండటం ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీకి కలిసివస్తుందని విశ్లేషకులు అంటున్నారు.రెండు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 105 ఎంపీ స్థానాలు ఉండగా అధికారంలోకి రావాలనుకునే పార్టీకి ఈ రెండు అత్యంత ప్రతిష్టాత్మకం అని చెప్పొచ్చు. అందులో భాగంగానే మోడీ అమిత్ షా ద్వయం మూడో సారి అధికారం చేపట్టేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సత్తా చాటిన ఊపుతో ఎంపీ ఎన్నికల్లో గెలుస్తామని ఆ పార్టీ నేతలు ధీమాగా ఉన్నారు. ప్రచార బాధ్యతలను ఈ సారి కూడా మోడీయే తీసుకుని ముందుకు సాగనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టిన ఈ రెండు రాష్ట్రాల ప్రజలు మరి 2024 ఎన్నికల్లో ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో తెలియలంటే మాత్రం కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.దేశంలో మొత్తం 543 ఎంపీ స్థానాలుండగా గత ఎన్నికల్లో బీజేపీ 303 స్థానాలను గెలుచుకుంది. పొత్తులో భాగంగా మొత్తం 353 స్థానాలను కైవసం చేసుకుని వరుసగా రెండోసారి తిరుగులేని ఆధిక్యంతో అధికారం చేపట్టింది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ 52 సీట్లకు పరిమితమైంది. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో 282 సీట్లు సాధించిన బీజేపీ రెండో సారి 303 సాధించి అందరిని ఆశ్చర్యపరిచింది. కాంగ్రెస్ 44 సీట్లను మాత్రమే గెలుచుకుంది. ఈ నేపథ్యంలో రానున్న ఎంపీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ 272 సాధించాలంటే కావల్సిన ఎంపీ స్థానాల విషయంలో గుజరాత్, ఉత్తరప్రదేశ్ కీలక పాత్ర పోషించనున్నాయి.

సీపీఎం రికార్డు సమం చేసిన బీజేపీ గుజరాత్‌లో బీజేపీ రికార్డు విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలోనే, పశ్చిమ బెంగాల్‌లో సీపీఎం రికార్డును సమం చేసింది బీజేపీ. ఇక ఈ విజయంతో గుజరాత్‌లో వరుసగా ఏడోసారి అధికారంలోకి వచ్చింది బీజేపీ పార్టీ.గుజరాత్‌లో 1995లో 121 స్థానాలు గెలిచిన బీజేపీ, 1998లో 117 స్థానాల్లో విజయం సాధించింది. 2002లో 127 సీట్లు కైవసం చేసుకుంది.2007లో 117 స్థానాల్లో గెలుపొందింది బీజేపీ పార్టీ. 2012లో 115 స్థానాలు గెలుచుకుంది. కానీ 2017లో 99కి పరిమితం అయింది భారతీయ జనతా పార్టీ. కానీ.. ప్రస్తుతం 156కి పైగా స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ పార్టీ. దీంతో బీజేపీ పార్టీ నేతలు దేశ వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారు.

# మంచుకొండల్లో కాంగ్రెస్

సిమ్లా, డిసెంబర్ 11:దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారిన గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. ఊహించిన దాని కంటే ఎక్కువగా రికార్డు స్థాయిలో మెజారిటీ సాధించిన బీజేపీ.. ప్రభంజనం సృష్టిస్తే హిమాచల్ ప్రదేశ్ లో మాత్రం పట్టుతప్పింది. గుజరాత్ లో బీజేపీ ప్రభంజనానికి ఆప్, కాంగ్రెస్ లు చతికిలపడ్డాయి. హిమాచల్ ప్రదేశ్ లో అధికారం కైవసం చేసుకోవడం ఒక్కటే కాంగ్రెస్ కు అనుకూలించే విషయం. ప్రతి ఎన్నికల్లో ప్రభుత్వాన్ని మారుస్తూ వస్తున్న హిమాచల్ ఓటర్లు ఈ సారి కూడా అదే సాంప్రదాయాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 68 సీట్లకు గానూ 40 సీట్లను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. బీజేపీ 25 స్థానాలకు పరిమితమైంది. మిగిలిన మూడు స్థానాల్లో ఇతరులు విజయం సాధించారు. ఆమ్ ఆద్మీ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవలేక పోయింది.అయితే కాంగ్రెస్ పార్టీకి బీజేపీకి కేవలం 0.9శాతం మాత్రం ఓటింగ్ పర్సెంటేజ్ తేడా ఉంది. కాంగ్రెస్‌కు 43.91శాతం మంది ఓట్లేస్తే.. బీజేపీకి 43 శాతం మంది ఓటేశారు. ఆప్‌కి 1.10శాతం ఓట్లు పోలయ్యాయి. ఓటమిని అంగీకరించిన హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరాం ఠాకూర్ రాజీనామా చేశారు. తన రాజీనామాను గవర్నర్‌కు అందించారు. రాష్ట్ర ప్రజల తీర్పును శిరసావహిస్తానన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ప్రజల హామీలను నెరవేర్చాలని.. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామన్నారు.హిమాచల్ ప్రజలకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధన్యవాదాలు తెలియజేశారు. అంకిత భావంతో కార్యకర్తలు, నాయకులదే ఈ విజయమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సాధ్యమైనంత త్వరలో నెరవేరుస్తామన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్ర కూడా తమ పార్టీ గెలుపునకు కారణమైందన్నారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొన్న ప్రియాంకా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయాన్ని అందించినందుకు ప్రజలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసింది కాంగ్రెస్ పార్టీ.ఇక సీఎం రేసులో ఎంపీ ప్రతిభాసింగ్ ముందంజలో ఉన్నారు. హిమాచల్ ప్రదేశ్ మాజీ సీఎం, దివంగత వీరభద్ర సింగ్ భార్యే ఈ ప్రతిభా సింగ్. ఇప్పుడు ఆమెను సీఎంగా ఖరారు చేయవచ్చనే అభిప్రాయాలు వస్తున్నాయి. అదే సమయంలో ప్రతిభాసింగ్ కుమారుడు విక్రమాదిత్య పేరు కూడా వినిపిస్తోంది

# మహిళలకు స్వేచ్ఛ ఎందుకు లేదు..?



తిరువనంతపురం, డిసెంబర్ 11:కొన్ని కేసుల్లో కోర్టులు ఇచ్చే తీర్పులు సంచలనంగా మారతాయి. ముఖ్యంగా నేరాలు, హింస వంటి ఘటనల్లో న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులు చర్చనీయాంశంగా మారతాయి. లైంగిక సంబంధాలు, వివాహేతర కలహాలు, మహిళలపై దాడులు.. వంటి ఘటనల్లో తీర్పులు అనగానే మనకు ఠక్కున గుర్తొచ్చేది కేరళ హై కోర్టు.. ఇప్పుడు ఎందుకు అంటారా.. తాజాగా కేరళ అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. మహిళలు, యువతులపై జరుగుతున్న దాడుల్లో రాత్రిపూట వారికి స్వేచ్ఛను ఇవ్వడం వల్లే అవుతున్నాయన్న వాదనను తప్పుపట్టింది. అందుకు సంబంధించిన వ్యాజ్యంపై విచారణ జరిపిన ధర్మాసనం.. అబ్బాయిలతో పాటు అమ్మాయిలకూ రాత్రి పూట స్వేచ్ఛ ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. కేవలం అమ్మాయిలు లేదా మహిళలు మాత్రమే రాత్రిపూట తిరిగేందుకు ఎందుకు ఆంక్షల చట్రంలో ఇరుక్కుంటున్నారని కేరళ హైకోర్టు ప్రశ్నించింది. అబ్బాయిలు లేదా పురుషులకు ఇచ్చినంత స్వేచ్ఛను వారికి ఎందుకు ఇవ్వలేక పోతున్నామని నిలదీసింది. వెంటనే అందరినీ సమానంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. రాత్రిపూట భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరూ చీకటి పడిన తర్వాత బయటకు వెళ్లడం సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం చూసుకోవాలని జస్టిస్ దేవన్ రామచంద్రన్ అన్నారు.ఉన్నత విద్యా సంస్థలలోని హాస్టల్ లో రాకపోకలను రాత్రి 9.30 గంటల తర్వాత నియంత్రించే 2019 ప్రభుత్వ ఉత్తర్వును సవాలు చేస్తూ కోజికోడ్ మెడికల్ కాలేజీకి చెందిన ఐదుగురు విద్యార్థినులు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ఈ కామెంట్లు చేసింది. కేసు విచారణ సందర్భంగా కోర్టు, కేవలం మహిళలు లేదా బాలికలకు మాత్రమే నియంత్రణ అవసరమని.. అబ్బాయిలు లేదా పురుషులు కాదని ఎలా నిర్ణయిస్తారని నిలదీసింది. ఆడపిల్లలు కూడా ఈ సమాజంలో జీవిస్తున్నారు. వారికి భద్రత ఇవ్వాలి. అంతేగానీ ఆంక్షలు విధించడం సరికాదు. క్యాంపస్‌ను సురక్షితంగా ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని హై కోర్టు స్పష్టం చేసింది.మహిళలు, బాలికల తల్లిదండ్రుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటున్నామని, అయితే అదే సమయంలో రాష్ట్రంలో ఇతర హాస్టళ్లు ఉన్నాయని, అక్కడ కర్ఫ్యూలు లేవని కోర్టు పేర్కొంది. రాత్రికి భయపడకుండా అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకూ స్వేచ్ఛ ఇవ్వాలి. స్త్రీలు, బాలికలకు రక్షణ కల్పించే రూపంలో పితృస్వామ్యం స్థానంలో మాతృస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పింది. అయితే..2019 ప్రభుత్వ ఉత్తర్వులు తమ హాస్టల్‌లో మాత్రమే అమలవుతున్నాయని పిటిషనర్లు వాదించారు. న్యాయం, సమానత్వం, మంచి మనస్సాక్షి దృష్ట్యా ఎటువంటి సమయ పరిమితులు లేకుండా క్యాంపస్ కు అనుబంధంగా ఉన్న రీడింగ్ రూమ్ ను యాక్సెస్ చేయడానికి అనుమతించాలని కోర్టు నుంచి మెడికల్ కాలేజీకి ఆదేశాలు ఇవ్వాలని కూడా కోరారు.

# స్ట్రాబెర్రీ కేరాఫ్ ఏజెన్సీ

విశాఖపట్టణం, డిసెంబర్ 11:అమెరికాలో పురుడు పోసుకున్న లవ్ ఫ్రూట్.. స్ట్రాబెరీ పంట ఇప్పుడు మన చెంతే విరగ్గాస్తోంది. ఆంధ్రా కాశ్మీర్‌గా ప్రసిద్ధి చెందిన లంబసింగిలో గిరి రైతులు విజయవంతంగా ఈ పంటను సాగుచేస్తున్నారు. ఈ సీజన్ లో స్ట్రాబెర్రీ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. గులాబీ జాతికి చెందిన స్ట్రాబెర్రీని మన దేశంలో ఈశాన్య రాష్ట్రాల్లో అధికంగా సాగుచేస్తున్నారు. రుచి, పరిమాణం, ఆకారం ఆధారంగా 500పైబడిన రకాలున్నాయి. లంబసింగి ప్రాంతంలో 'వింటర్ డాన్' అనే రకాన్ని రైతులు సాగుచేస్తున్నారు. స్ట్రాబెర్రీ మొక్క దిగువ భాగంలో ఫలాలు వస్తాయి. బెర్రీలు నేలకు తగలకుండా మొక్కచుట్టూ ఎండు గడ్డి వేస్తారు. లేదా పరదాలు పరుస్తారు.విశిష్టత కలిగిన స్ట్రాబెర్రీ సాగుకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ జిల్లా వాతావరణం అనుకూలంగా మారింది. 1995లో చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి లంబసింగి అటవీ ప్రాంతం.. స్ట్రాబెరీ సాగుకు అనుకూలమని నిర్ధారించారు. మొదటి సారి సాగులోనే మంచి ఫలితం రావడంతో ఇక ఈ ఫలం సాగుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. చింతపల్లి మండలం లంబసింగికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గొందిపాకలు గ్రామానికి చెందిన రైతు ఏజెన్సీ ప్రాంతంలో తొలిసారి స్ట్రాబెర్రీ సాగు చేస్తున్నారు. 2008లో పుణె నుంచి స్ట్రాబెర్రీ మొక్కలను దిగుమతి చేసుకుని ఎకరం విస్తీర్ణంలో నాటారు. అయితే మొదట్లో నీటి సదుపాయం లేకపోవడంతో పెట్టుబడి కూడా సరిగా రాలేదు. అయినా అనుకూలమైన వాతావరణంలో స్ట్రాబెర్రీ సాగుపై నమ్మకం పెట్టుకున్న ఆ రైతు.. సాగు కొనసాగిమాచాడు. ఇప్పుడు లాభల పంట పందితున్నారు. 2019 నవంబరులో రెండు ఎకరాల్లో స్ట్రాబెర్రీ సాగు చేపట్టిమంచి లాభాలను అర్జించారు.లంబసింగిలో నాలుగేళ్లుగా స్ట్రాబెర్రీ సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. రైతు కుశలవుడుని ఆదర్శంగా తీసుకుని కొంత మంది మైదాన ప్రాంత రైతులు లంబసింగి పరిసర ప్రాంతాల్లో భూములను లీజుకు తీసుకుని 2018 నుంచి స్ట్రాబెర్రీ సాగు చేస్తున్నారు. 2020 నుంచి స్థానిక గిరిజన రైతులు కూడా స్ట్రాబెర్రీ సాగు ప్రారంభించారు. ప్రస్తుతం లంబసింగి, రాజుపాకలు, గొందిపాకలు, సిరిపురం, లబ్బంగి, చీకటిమామిడి, చిట్రాళ్లగొప్పు గ్రామాల్లో సుమారు 50 ఎకరాల్లో స్ట్రాబెర్రీ సాగు చేస్తున్నారు. లంబసింగి పరిసర ప్రాంతాల్లో రైతులు పండిస్తున్న స్ట్రాబెర్రీలను పర్యాటకులే అధికంగా కొనుగోలు చేస్తున్నారు. లంబసింగి ప్రకృతి అందాలను వీక్షించేందుకు నవంబరు మొదటి వారం నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు నిత్యం వేల సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. రైతులు పండించిన స్ట్రాబెర్రీల్లో 80 శాతం స్థానికంగానే అమ్ముడవుతుండగా, మిగిలిన 20 శాతాన్ని మైదాన ప్రాంతానికి తరలిస్తున్నారు.లంబసింగి ప్రాంతంలో స్ట్రాబెర్రీ దిగుబడులు ప్రారంభమయ్యాయి. స్థానికంగానే 200 గ్రాములు వంద రూపాయలకు విక్రయిస్తున్నారు. లంబసింగి పరిసర ప్రాంతాల్లో ఐదేళ్లగా గిరిజన, కౌలు రైతులు స్ట్రాబెర్రీ సాగు చేస్తున్న విషయం తెలిసిందే. శీతాకాలంలో పండే స్ట్రాబెర్రీ పంటను ఈ ప్రాంతం సందర్శనకు వచ్చే పర్యాటకులు కొనుగోలు చేస్తుండడంతో రైతులకు మార్కెటింగ్ సమస్య తలెత్తడంలేదు. ఈ ఏడాది లంబసింగి పరిసర ప్రాంతాల్లో సుమారు 50 ఎకరాల్లో స్ట్రాబెర్రీ వేశారు. కొద్ది రోజుల నుంచి పండ్లు పక్వానికి రావడంతో రైతులు కోయడం ప్రారంభించారు. లంబసింగి జంక్షన్, లంబసింగి, రాజుపాకలు, చిట్రాళ్లగొప్పు గ్రామాల వద్ద రహదారికి ఇరువైపులా స్టాల్స్ ఏర్పాటుచేసి విక్రయిస్తున్నారు. 200 గ్రాముల చొప్పున పండ్లను ప్యాకింగ్ చేసి ఒక్కో ప్యాకెట్‌ను వంద చొప్పున అమ్ముతున్నారు. లంబసింగి సందర్శనకు వస్తున్న పర్యాటకులు స్ట్రాబెర్రీ తోటల వద్దకు వెళ్లి తాజా పండ్లను కొనుగోలు చేస్తున్నారు.అల్లూరి మన్యంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటం స్టాబెర్రీకి అనుకూల వాతావరణం. ఎకరానికి 20 నుండి 22వేల మొక్కలను నాటుకోవాలి. దిగుబడి 8 నుండి 10 టన్నుల వరకు పంట వస్తుంది. స్టాబెర్రీ చాలా సున్నితంగా ఉంటుంది. నేల ద్వారా సంక్రమించే తెగుళ్లపై జాగ్రత్తలు పాటిస్తే.. మరింత నాణ్యమైన దిగుబడి వస్తుందంటున్నారు శాస్త్రవేత్తలు. మీరు ఎప్పుడైనా లంబసింగి ఏజెన్సీకి ఈ సీజన్లో వెళ్లినట్టు అయితే.. తాజాగా లభించే ఈ మధుర ఫలాన్ని ఆరగించి? ఆ మధుర జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకోండి

## నాటుసారాయితో పట్టుబడితే శిక్షలు మరింత కఠినం: సిఐ సర్వేశ్




బూర్గంపాడు (ప్రజా పాలన.)నాటుసారా,కల్తీమద్యం,గంజాయి,మాదక ద్రవ్యాలు తదితరములు వినియోగిస్తే 6 నుండి 10 సంవత్సరాల జైలు శిక్ష భద్రాద్రి జిల్లా బూర్గంపహడ్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట గోడలకు ఖమ్మం ఎక్సైంజ్ సీఐ సర్వేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హెచ్చరిక అనే వాల్ పోస్టర్లు అంటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ సర్వేష్ మాట్లాడుతూ నాటుసారా,కల్తీమద్యం, గంజాయి, మాదక ద్రవ్యాలు తదితరములు వినియోగించిన,అమ్మినా, సరఫరా చేసిన ప్రభుత్వ ఆదేశాల మేరకు 6 నుండి 10 సంవత్సరాల జైలు శిక్ష విధంచడానికి నిర్ణయించడం జరిగింది అని తెలిపారు. ఎవరు పట్టుబడ్డ శిక్షలు కఠినంగా ఉంటాయి అని మీ గ్రామాలలో ఇట్టి నిషేధిత అమ్మకాలు జరిగితే సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతోంది అని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో బూర్గంపహడ్ మండల కేంద్రంలోనే హానికర గుడుంబా తయారీ జరుగుతుందని సమాచారం ఉందని,ఇప్పటికైన గుడుంబాను నిలిపివేయకపోతే శిక్షలు కఠినంగా ఉంటాయి అని ప్రజలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వారి బృందం ఉన్నారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | – | మేడిపల్లి | – | 9346970159 |
| వెంకటస్వామి | – | మంచిర్యాల | – | 9515048103 |
| ఎం. గైబులు | – | వికారాబాద్ | – | 9704570475 |
| టి.రాంబాబు | – | శేర్లింగంపల్లి | – | 6301925113 |
| సత్య కిషోర్ | – | అమీర్‌పేట | – | 6309723472 |
| బోడ మనోహర్ నంద | – | కరీంనగర్ | – | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | – | ఖమ్మం | – | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | – | మధిర | – | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | – | పాలేరు | – | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | – | మధిర రూరల్ | – | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | – | ఎర్రుపాలెం మండలం | – | 8501020885 |
| బుక్య.శ్రీను | – | బోనకల్ | – | 8688810293 |
| సి.మల్లేష్ | – | ఇబ్రహీంపట్నం | – | 9618028334 |
| దుంపాల రాజేష్ | – | మేడ్చల్ | – | 9000178307 |
| వై.నర్సింహులు | – | తాండూరు | – | 7207677049 |
| టి.సురేష్ చారీ | – | ఆసిఫాబాద్ | – | 9000983108 |
| డి.భాస్కర్ | – | బెల్లంపల్లి | – | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | – | జన్నారం రూరల్ | – | 9493314399 |
| గొట్టె సురేందర్ | – | మంచిర్యాల టౌన్ | – | 9248528680 |
| గొడ్లబాబూరావు | – | తల్లాడ | – | 9848236015 |
| ఎల్.వెంకట్ | – | మందమర్రి | – | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | – | కేతనపల్లి | – | 9701844456 |
| సాయిబాబు | – | భద్రాద్రి కొత్తగూడెం | – | 9603149645 |
| ఎన్.బండయ్య | – | చేవెళ్ల | – | 9959032940 |
| నరేందర్ | – | చేవెళ్ల | – | 9490148304 |
| ఎం.పరమేష్ | – | శంకరపల్లి | – | 7989723793 |
| ఊదిరి మహేష్ | – | చౌటుప్పల్ | – | 9550941419 |
| జి.అర్జున్ | – | శంకరపట్నం | – | 7386777544 |
| ఎం.యాదయ్య | – | చేవేళ్ల నియోజకవర్గం | – | 8328236516 |
| ఎం.మురళీ | – | షాబాద్ | – | 9989770468 |


## మధుర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు కళ్లద్దాలు పంపిణీ




మేడిపల్లి, డిసెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి )మధుర చారిటబుల్ ట్రస్ట ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపులో కంటి పరీక్షలు చేయించుకుని, ఉచితంగా అపరేషన్లు చేయించుకున్న వారందరికీ కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని చిల్కానగర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని 20 మంది కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి కళ్ళద్దాలు, మందులు అలాగే 200 మందికి కంటి అద్దాలను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మధుర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎన్నో కంటి ఆపరేషన్లు మరియు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం, పేద మహిళలకు ఉపాధి లక్ష్యంగా కుట్టు మిషన్లు , అల్లికలు ఎంబ్రాయిడరీ వర్క్ శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారిని ప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందని, రాబోవు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఉధృతంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నరేష్, కరిపె మల్లికార్జున్, సురేందర్ రెడ్డి, శాంతి యాదవ్, బొట్టు వెంకట్, సుదర్శన్, నారా మహేష్, చర్చి కాలనీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర చిట్ ఫండ్ లో చీటీ డబ్బులు ఇవ్వడం లేదు: బాధితుడు ఉద్గరే దీపక్



వికారాబాద్ బ్యూరో 11 డిసెంబర్ ప్రజా పాలన : అక్షర చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో చీటీ పాట పాడిన డబ్బులు ఇవ్వడం లేదని బాధితుడు ఉద్గరే దీపక్ ఆరోపించారు. ఆదివారం బాధితుడు ఉద్గరే దీపక్ మీడియాతో మాట్లాడుతూ అక్షర చిట్ ఫండ్ లో 3 లక్షల చిట్టి వేశానని అన్నారు. 50 నెలల చీటీకి గాను 40 నెలలు పూర్తయిన తర్వాత చీటీ పాట పాడాను. చీటీ పాట పాడిన తర్వాత నాకు 2 లక్షల 80 వేల రూపాయలు రావాలని తెలిపారు. అక్షర చిట్ ఫండ్ మేనేజర్ చీటీ పాట పాడిన డబ్బులను ఇవ్వకుండా ఫిక్స్ డ్ డిపాజిట్ చేయించాడన్నారు. మళ్లీ నా చేత 5 లక్షల చీటీ వేయమని మేనేజర్ బలవంతంగా చీటీ వేయించాడని చెప్పారు. ఫిక్స్ డ్ డిపాజిట్ చేసిన డబ్బులకు వచ్చే ఇంట్రెస్ట్ తో పాటు అదనంగా డబ్బులు కలిపి 5 లక్షల చీటీకి డబ్బులు కట్టానని వివరించారు. ఫిక్స్ డ్ డిపాజిట్ బాండ్, చీటీ డబ్బులు ఇవ్వకుండా అక్షర చిట్ఫండ్ మేనేజర్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విమర్శించారు. నేను ఇప్పటివరకు 3 లక్షల చిట్టీకు గాను 2 లక్షల 34 వేల రూపాయలు. 5 లక్షల చిట్టీకు 4 లక్షల 90 వేల రూపాయలు మొత్తం 7 లక్షల 24 వేల రూపాయలు కట్టానని తెలిపారు. అక్షర చిట్ ఫండ్ మేనేజర్ మాత్రం అన్ని ఫోను మీకు చెల్లించాల్సినవి 51 వేల రూపాయలు మాత్రమేనని చెబుతున్నాడన్నారు. లెక్కలన్నీ సరిచూసుకొని నాకు రావాల్సిన డబ్బులను అక్షర చిట్ ఫండ్ మేనేజర్ ఇవ్వాలని కోరారు.

## ఎస్ఎఫ్ఎస్ఐ అఖిల భారత 17వ మహాసభలు విజయవంతం చేయండి




చేవెళ్ల డిసెంబట్ 11,(ప్రజాపాలన):చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఎస్ఐ డివిజన్ అధ్యక్షుడు బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 17వ అఖిలభారత మహాసభలు ఈనెల 13 నుండి 16 వరకు హైదరాబాద్ నగరంలో ఉద్యమాలకు పురిటిగడ్డ అయినా ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరుగుతున్నాయి 2005 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో అత్యంత జయప్రదంగా గత మహాసభ జరుపుకున్నాం. 17 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మొట్టమొదటిసారిగా 17 అఖిలభారత మహాసభలు హైదరాబాద్ నగరంలోజరగబోతున్నాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ మాణిక్ సర్కార్ ఎస్ఎఫ్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు విపి సాను ఎస్ఎఫ్ఎస్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు విశ్వాస్ ఎస్ఎఫ్ఎస్ఐ జాతీయ గర్ల్స్ కన్వీనర్ దీప్సితాదార్ జాతీయ నాయకులు అన్ని రాష్ట్రాల ప్రతినిధులు హాజరవుతున్నారు అని అన్నారు. ఈ మహాసభలకు మేధావులు ప్రజాతంత్ర వాదులు విద్యార్థులు సహాయ సహకారాలు అందించి విజయవంతం కోసం కృషి చేయాలని కోరారు అదేవిధంగా 13 జరిగే భారీ బహిరంగ సభకు విద్యార్థులంతా పెద్ద ఎత్తున హాజరై విజయవ చేయాలని కోరారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్



బూర్గంపాడు (ప్రజా పాలన.)భద్రాచలం కిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు ఈరోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క వైద్య శిబిరంలో కార్డియాలజీ ,న్యూరోసర్జన్ ,జనరల్ సర్జన్ ,జనరల్ మెడిసిన్ గైనకాలజీ, డెర్మటాలజీ విభాగాల వైద్యులు పాల్గొని సుమారు 570 మందికి ఓపి చూసి షుగర్, బిపి ,ఈసిజి ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా చూసి ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలని మంచి తలంపుతో పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఇలాంటి మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య క్యాంపులు నిర్వహించినందుకు భద్రాచలం కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యాన్ని మణుగూరు ప్రజలు అభినందించడం జరిగింది. కార్యక్రమంలో హాస్పిటల్ జనరల్ మేనేజర్ బాబురెడ్డి . రవిరెడ్డి మార్కెటింగ్ మేనేజర్లు వెంకటేశ్వరరావు,కురం.రవి అనిల్ , వెంకటేశ్,మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## తెల్లవారుజామున ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీ- ఏడుగురికి గాయాలు



శంకరపట్నం డిసెంబర్ 11 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామ శివారులో ప్రధాన జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొనగా హుజురాబాద్ కి చెందిన సర్దాన పోశెట్టి, ఆకుల రాజు ఇరువురికి తీవ్ర గాయాలు అవ్వగా మిగతా ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## ఇర వెండి మాజీ ఎంపిటిసి వల్లూరుపల్లి వంశీకృష్ణని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



బూర్గంపాడు ( ప్రజా పాలన.):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ,ఇరవెండి మాజీ ఎంపిటిసి వల్లూరుపల్లి వంశీకృష్ణ , అమ్మగారు రజిని కుమారి అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %d% పినపాక శాసనసభ్యులు %d% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు . ఈ కార్యక్రమం లో బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ,మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, తాళ్లూరి ట్రస్ట్ అధ్యక్షులు తాలూరు పంచాక్షరయ, మణుగూరు జడ్పిటిసి పోషం నరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల యువజన నాయకులు గోనెల నాని, కామిరెడ్డి రామకొండ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పాల్గొన్నారు.

## నూతన పైపులైన్ ను ప్రారంభించిన సర్పంచ్ అలేఖ్య..



తల్లాడ, డిసెంబర్ 11 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలం కేశవాపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ నుంచి కొత్తగా పైపులైన్ ను సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలేఖ్య మాట్లాడుతూ మండల జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని, గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తున్న జడ్పిటిసి ప్రమీలకి గ్రామ పంచాయతీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు చిన్నంశెట్టి పద్మ, సాదం నాగమణి, కట్ట శ్రీనివాసరావు, సాదం క్రిష్ణవేణి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వనిగండ్ల మాధవరావు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వనిగండ్ల వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు చావా నాగేశ్వరరావు,చావా శేషగిరి, చుండూరు రామారావు,గుంటుపల్లి అప్పారావు, వీ నరేష్ పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



తల్లాడ, డిసెంబర్ 11 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం తల్లాడ మండల అధ్యక్షురాలు గోడ్ల పుల్లమ్మ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు మరి ఆకాశానంటేయని ప్రధానంగా వంట గ్యాస్ ధర విపరీతంగా పెరిగిందని పేద మధ్యతరగతి ప్రజలకు కొనబోతే కొరివిగా తయారైందని వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి వంట గ్యాస్ రేట్ తగ్గించాలని లేనియెడల ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు చాపల రావేలు, నూక పోగు మరియమ్మ, రాణి, రాధా పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ భూమిపూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ శాంతినగర్లో శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన భూమిపూజ కార్యక్రమంలో ఉప్పల్ ఏ -బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు జనగాం రామస్వామి, బోనగిరి దాస్, కోకొండ యాదగిరి ,ఎడ్ల కృష్ణ ,ముక్క నర్సింగ్ రావు ,అలుగుల బాబు రావు ,చందర్ ,జంగీర్ ,ఇందిర ,రేణుక ,అనిత ,విజయ ,పెంటమ్మ ,శ్రవంతి ,అరుణ, రాణీ, శేష కుమారి, హరి , బాలు ,లింగంపల్లి రామకృష్ణ ,అలుగుల అనిల్ కుమార్ ,ఆల్వాల్ భాస్కర్ ,జనగాం రామకృష్ణ ,లింగం పల్లి ప్రభాకర్ , అనిల్ కుమార్, అరవింద్, శివ, విజయ్, చందు,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## డిజె ఏఫ్ రాష్ట్ర కార్యదర్శిగా తాడెం రాజ్ ప్రకాష్ నియామకం



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 11, ప్రజాపాలన : డి జె.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో శనివారం నిర్వహించిన సమావేశంలో డి జె ఎఫ్ నిర్మాణంలో భాగంగా మంచిర్యాల జిల్లా రామకృష్ణపూర్ పట్టణ కేంద్రానికి చెందిన తాడెం రాజ్ ప్రకాష్ ని జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగింది అని రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి అన్నారు . ఈ మేరకు ఆదివారం ఆయనను జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో డి జె ఎఫ్ ని మరింత బలోపేతం చేయలనే ఉద్దేశ్యం తో రాష్ట్ర కార్యదర్శి గా రాజ్ ప్రకాష్ ని జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు నియమించడం జరిగింది అన్నారు. తదనంతరం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తాడెం రాజ్ ప్రకాష్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గా నియమించిన జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి కి రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు . అదేవిధంగా ఈ నియమాకానికి సంబంధించి తనకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు నారామల్ల విజయ్ కుమార్ , మంచిర్యాల జిల్లా అధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ అఖిల భారత 17 మహాసభలు జయప్రదం చేయండి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 11ప్రజాపాలన ప్రతినిధి: ఎస్ఎఫ్ఐ 17వ అఖిలభారత మహాసభలు ఈనెల 13 నుండి 16 వరకు హైదరాబాద్ నగరంలో ఉద్యమాలకు పురిటిగడ్డ అయినా ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరుగుతున్నాయి 2005 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో అత్యంత జయప్రదంగా గత మహాసభ జరుపుకున్నాం. 17 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మొట్టమొదటిసారిగా 17 అఖిలభారత మహాసభలు హైదరాబాద్ నగరంలో జరగబోతున్నాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ మాణిక్ సర్కార్ ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు విపి సాను ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు విశ్వాస్ ఎస్ఎఫ్ఐ జాతీయ గర్ల్స్ కన్వీనర్ దీప్సితాదార్ జాతీయ నాయకులు అన్ని రాష్ట్రాల ప్రతినిధులు హాజరవుతున్నారు అని అన్నారు. ఈ మహాసభలకు మేధావులు ప్రజాతంత్ర వాదులు విద్యార్థులు విజయవంతం కోసం కృషి చేయాలని కోరారు. అదేవిధంగా 13 పీపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్ హైదరాబాద్లో లో జరిగే భారీ విద్యార్థి బహిరంగ సభకు విద్యార్థులంతా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అంగడి వాడి సూపర్ వైజర్ మైన పురం ఉషారాణి,తెల్లమేకల.సరితల కు ఘన సన్మానం



మధిర రూరల్ డిసెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో ఆదివారం నాడు అంగన్వాడి సూపర్వైజర్లు ఉషారాణి సరితాలకు ఘనంగా సన్మానించిన టీచర్లు ఆయాలు మధిర 3 సెక్టార్ ఐసీడీఎస్ ప్రాజెక్టు నందు గ్రేడ్ 2 సూపర్వైజర్ లు గా సెలెక్ట్ అయిన టీ టీ.సరిత మరియు ఎం ఉషారాణిలను టీచ ర్స్ ఆయాలు కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా .వారు మాట్లాడుతూ ఇంత కాలం అందరం కలిసి పనిచేసి నందుకు చాలా సంతోషం గా ఉందని, మన ప్రాంతం నుండి వీరిరువు జోనల్ స్థాయి లో సూపర్ వైజర్లు గా నియామకం కావడం చాలా ఆనందం గా ఉందని ఈ మాపై బాధ్యత కూడిన పని చేస్తామని వారు తెలిపారు ,ఇద్దరు కూడా మంచి గుర్తింపును పొంది ,భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. లిఈ కార్యక్రమం లో అంగన్ వాడి టీచర్స్ శైలజ ,వరలక్ష్మి, అంజలి,నాగేంద్ర, కృష్ణ కుమారి,జాలమ్మ,ఆయాలు, అక్కమ్మ, కృష్ణవేణి, మొదలగు వారు పాల్గొన్నారు

## వైభవంగా అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం



మధిర డిసెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు స్వామి అయ్యప్ప దేవాలయంలో బత్తుల శ్రీను గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందవారి ఆధ్వర్యంలో స్వామి అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానంలోకి వెళ్ళుటకు దీక్షలు చేపట్టిన అయ్యప్ప మాలదారులు ఆదివారం స్థానిక లడక బజారులోని అయ్యప్ప స్వామి ఆలయం నందు అత్యంత వైభవంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప మాల ధరించి 41 రోజులపాటు కఠిన దీక్షలు చేసి, ప్రతి రోజు పూజ నిర్వహించిన అయ్యప్పలు ఉదయమే స్థానిక అయ్యప్ప స్వామి ఆలయానికి చేరుకున్న సుమారు 50 మందికి పైగాఅయ్యప్పలుస్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి పరవశం నడుమ వైభవముగా ఇరుముడికార్యక్రమాన్నికొనసాగించారు.మాలాదారుల ఇరుముడిలో భక్తులు, బంధువులు బియ్యం, డబ్బులు వేసి స్వాములకు పాదాభివందనం చేసి వారిచే ఆశీర్వాదం తీసుకొన్నారు.అనంతరం అయ్యప్ప మాలదారులు ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురుస్వాములు బత్తుల శ్రీనివాసరావు, స్వామి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ స్వామి శ్రీ స్వామి శ్రీనివాస్ పుల్లారావు స్వాములు భక్తులు, ఆలయ ప్రధాన అర్చకులు శబరి దినేష్, అర్చకులు దేవంబట్ల కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకుఇరుముడులు కట్టారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదంలో అందజేశారు శబరిమలై బయల్దేరిన అయ్యప్ప మాలదారుల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బంధువులు, మిత్రులతో ఆలయం ప్రాంగణ కోలాహలంగా మారింది.ఆలయ ప్రాంగణంలో ఇరుముడ్లు కట్టుకొని శబరిమలై లోని అయ్యప్ప స్వామి దర్శనం చేసుకునేందుకు దేవాలయ వద్ద నుండి బయలుదేరిన అయ్యప్పలను భక్తులు, బంధువులు కలసి రైల్వే స్టేషన్ వరకు మేళతాళాలతో భారీ ఎత్తున తరలి వెళ్లారు

## మున్సిపాలిటీ లోని ఎస్సీ కాలనీ రజినీకాంత్ జన్మదిన వేడుకలు



మధిర రూరల్ డిసెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుమధిర 11 వ వర్డ్ ఎస్సీ కాలనీలోగద్దల రజినీ కాంత్ పుట్టిన రోజు సందర్భంగా ఎస్సీ కాలనీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు నివాసంలో రజనీకాంత్ జన్మదిన వేడుకలన్ను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు రజనీకాంత్ కేక్ తినిపించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని జన్మదిన శుభాకాంక్షలు నిండు నూరేళ్లు ఆయుష్ ఉండాలని వారు తెలిపారు అనంతరం ఎస్సీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు నివాసం వద్దకు తరలి వెళ్లి వేడుకను నిర్వహించుకోవడం లింగాల కమల రాజు మేము సైతం మీకు ఎప్పుడు అండగా వెంటే మేమున్నామనే వారు తెలుపుతఅంటున్నారుఈ కార్యక్రమంలో గద్దల వెంకటేశ్వర్లు, గద్దల స్వామి, ప్రకాశరావు, దుబాసి యేసు, గద్దల రూతయ్య, బజారు, శేషయ్య, దేవదానం, బుజ్జిబాబు, షడ్రక్, చటారి ముసిలి,గద్దం శేషయ్య, రావూరి రాజా, రావూరి దుర్గారావు, వడ్లమూడి నాగేశ్వరరావు,మరియు ఎస్సీ కాలనీ కమలన్న యూత్ హాజరైనారులి

## అంతర్జాతీయ ప్రమాణాలతో కోహెడ ఫ్రూట్ మార్కెట్ : మంత్రి సింగిరెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి





ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 11ప్రజాపాలన ప్రతినిధి :తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడలో తుది దశ చేరుకున్న కోహెడ పండ్ల మార్కెట్ డి.పి.ఆర్ ను వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మార్కెటింగ్ శాఖ అధికారులతో పరిశీలించారు.అనంతరం మార్కెట్ నిర్మాణం కానున్న స్థలాన్ని పరిశీలించారు.మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం కానున్న కోహెడ పండ్ల మార్కెట్ సంక్రాంతి తరువాత ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, అడిషనల్ డైరెక్టర్ ఆర్.లక్ష్మణుడు, డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిలుక మధుసూదన్ రెడ్డి నియామకం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 11ప్రజాపాలన ప్రతినిధిఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారి ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అనుమతితో టిపిసిసి నూతన కమిటీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన చిలుక మధుసూదన్ రెడ్డి ని నియమించడం జరిగింది..ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మండలం అనాజ్ పూర్ గ్రామానికి చెందిన చిలుక మధుసూదన్ రెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం జిల్లా మరియు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నో సేవలు అందించడం జరిగింది. గతంలో ఏబీవీపీ విద్యార్థి విభాగంలో పనిచేసి అనంతరం టిఎన్ఎస్ఎఫ్ లో జిల్లా మరియు రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసే సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేసి జైలుకు వెళ్లిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఆ క్రమంలో అప్పటినుండి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ఎంతో సన్నిహితంగా ఉంటూ 2018లో రాహుల్ గాంధీ గారి సమక్షంలో రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర స్థాయిలో చేపట్టిన ఏకార్యక్రమాన్ని అయిన విజయవంతం చేయడంలో ముందువరుసలో ఉన్నారు.. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో టీపీసీసీ రాష్ట్ర ప్రతినిధిగా ఇటీవల నియమించబడి, నియోజకవర్గ రైతుల మరియు విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై మరింత ఉత్సాహంతో ముందువరుసలో ఉండి పోరాటం చేయడం జరిగింది.. ఇప్పుడు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఇబ్రహీంపట్నం నియోజకవర్గం చెందిన ప్రజలు విద్యార్థులు యువకులు ఎంతో సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తన రాజకీయ గురువు ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి చిలుక మధుసూదన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మా అభిమాన నాయకుడు రేవంత్ అన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలంగాణ రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా శక్తివంచన లేకుండా ఆత్మస్థైర్యంతో మీరు ఇచ్చిన సూచనలతో పనిచేస్తా నని కాంగ్రెస్ పార్టీ సైనికుడిలా అధికార పార్టీ చేస్తున్న నియంత పోగోడాలపై తప్పకుండా పోరాడుతానని ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుగా పనిచేస్తానని తెలియజేస్తున్నాను.

## శిరీష కూతురు పెళ్లికి హాజరై ఆశీర్వదించిన జడ్పీటిసి నిత్య నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 11ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల్ పరిధిలోని లింగంపల్లి గ్రామ సెక్రెటరీ శిరీష గారి కూతురు వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన మంచాల జడ్పీటిసి మర్రి నిత్యా నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక నోముల లింగంపల్లి ఎంపీటీసీ జయానందం, లింగంపల్లి సర్పంచ్ వినోద మూర్తి, నాయకులు ఐలేష్, వార్డు మెంబర్లు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## భువనగిరిలో రచయిత సుద్దాల అశోక్ తేజ కావ్య పఠనం




యాదాద్రి భువనగిరి జిల్లా 11 డిసెంబర్ ప్రజాపాలన:ప్రముఖ కవి, ప్రముఖ సినీ గేయ రచయిత డా. సుద్దాల అశోక్ తేజ కావ్య పఠనం ''నేను అడవిని మాట్లాడుతున్నాను'' కార్యక్రమం జీనియస్ స్కూల్, భువనగిరి పట్టణములో ఆదివారం నాడు రోటరీ క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో సాయంత్రంజరిగినది. ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ కావ్య పఠనం చేస్తూ అడవులను, చెట్లను, అడవి జంతువులను సంరక్షించాలని అలానే ప్రేమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావు అధ్యక్షులు, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి అసిస్టెంట్ గవర్నర్, యాదాద్రి భువనగిరి జిల్లా సిడబ్ల్యుసి చైర్ పర్సన్ బండారు జయశ్రీ, కార్యదర్శి కరిపే నర్సింగ్ రావు, ఎన్నిక అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, కొక్కలకొండ నిమ్మయ్య, ప్రముఖ రచయిత పోరెడ్డి రంగయ్య, క్లబ్ డైరెక్టర్స్ పలుగుల ఆగేశ్వరరావు, కోశాధికారి బోగా హరికృష్ణ, క్లబ్ సభ్యులు కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు ఇటిక్యాల లావణ్య, ఇన్నర్ క్లబ్ సభ్యులు, సాహితీ ప్రియులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## కలయక వాకర్స్ క్లబ్ సహకారంతో ఆర్థిక సహాయం



మధిర డిసెంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుకలయికవాకర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలోప్రముఖ న్యాయవాది చావలి రామరాజు చొరవతో ముందుకు వచ్చినా కలయిక వాకర్స్ క్లబ్ సభ్యులు.గత సంవత్సరంన్నర క్రితం కరోనా కాలంలో రెండు కాళ్లకు ఇన్ఫెక్షన్లు వచ్చి రెండు కాళ్లు పోగొట్టుకొనిన మధిర సుందరయ్య నగర్ కు చెందిన అయిలూరి బాల బాస్కర్ రెడ్డిన్యాయవాది న్యాయవాది మరియు నాగవరప్పాడు మాజీ సర్పంచ్ చావలి రామరాజు చొరవతో కలయిక వాకర్స్ క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయంతో 23,000/– రూపాయలను బాధితుడైన అయిలూరి బాల బాస్కర్ రెడ్డి ఇంటికి వెళ్లి కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ ఇరుకుళ్ళ బాల కోటేశ్వరరావు చేతుల మీదుగా కలయిక వాకర్స్ క్లబ్ సభ్యుల సమక్షంలో అందజేసినారు. ఈ కార్యక్రమంలో కలయిక వాకర్స్ క్లబ్ సభ్యులు చావలి రామరాజు, దిరిశాల జగన్ మోహన్ రావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి, డోకుపర్తి సత్యంబాబు, కర్లపూడి వాసు, కాజా శ్రీనివాసరావు, నాగుబండి వంశీ, కన్నెధార చంద్రశేఖర్, మేడి శెట్టి కేశవరావు, అప్పన లక్ష్మీ నారాయణ, స్టార్ కోటేశ్వరరావు, అబ్బూరి రాజు, ఉప్పునూతల రాజు, కేతేపల్లి శ్రీనివాసరావు, వంగూరు గోపి, అయిలూరి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదగోని సుధాకర్ గౌడ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 11ప్రజాపాలన ప్రతినిధి :లోయపల్లి గ్రామంలోవైయస్సార్ సిపి నాయకుడిని పరామర్శించిన వైయస్సార్ సిపిరాష్ట్ర నాయకుడుమాదగోని జంగయ్య గౌడ్మంచాల మండలం లోయపల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు ఇంటి పై నుండి కింద పడి కాలు విరిగి పోటీ మంచానికి పరిమితం అయి వైద్యం చేయించు కుంటున్న వైయస్సార్ సిపి నాయకుడు మాదగోని సుధాకర్ గౌడ్ ను తన నివాసానికి వెళ్లి పరామర్శించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మర్రిగూడా మండలం అధ్యక్షుడు యండి వాహిద్ బాయి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుధాకర్ నగరంలో ఆటో నడుపుకుంటు కుటుంబాని పోషించే వాడు ఇప్పుడు కాలు విరిగి పోవటంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికే కాలు వైద్యం కోసం హాస్పిటలో లక్షల్లో ఖర్చు అయ్యింది సుధాకర్ కొలు కోవాలి అంటే కొన్ని నెలలు అవుతుంది అన్నారు సుధాకర్ వైద్యం ఖర్చుల కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ పండు డబ్బులు మంజూరు చేసి ఆదుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో1.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం యువజన నాయకుడుకర్నాటి ముఖేష్ గౌడ్2.ఎస్సి సెల్ నాయకుడుబూడిద మహేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఎన్టీఆర్ 30 మొదలయ్యేది అప్పుడేనా?

జక్కన్న అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించిన విజువల్ ఎక్స్ట్రాగవాంజా 'ఆర్ఆర్ఆర్'. ప్రీ ఇండిపెండెంట్ ఎరా నేపథ్యంలో సాగే ఫిక్షనల్ స్టోరీగా రూపొందిన ఈ మూవీలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజుగా నటించగా.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ గోండు బెబ్బులి కొమురం భీం నటించిన విషయం తెలిసిందే. 'ఆర్ఆర్ఆర్' కు చరణ్ ని మించి ప్రధాన ఆయువు పట్టుగా నిలచిన ఎన్టీఆర్ ప్రీ ఇంటర్వెల్ బ్యాంగ్ ఎపిసోడ్ తో గూస్ బంప్స్ తెప్పించాడు. తనదైన మార్కు రొమాంచిత యాక్షన్ ఘట్టాలతో ఆకట్టుకున్న ఎన్టీఆర్ ఈ మూవీలో నటించిన కొమురం భీం పాత్రతో వరల్డ్ వైడ్ గా భారీ స్థాయిలో పాపులారిటీని సొంతం చేసుకున్నాడు. హాలీవుడ్ టెక్నీషియన్ లతో పాటు స్టార్లని విదేశీ సినీ ప్రియుల్ని సైతం విశేషంగా ఆకట్టుకుని వారి ప్రశంసలు




దక్కించుకున్న ఎన్టీఆర్ ఈ పాన్ ఇండియా వండర్ తరువాత తన 30వ ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టబోతున్న విషయం తెలిసిందే. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్ ప్రకటించి నెలలు కావస్తున్నా ఇంత వరకు ముందుకు కదలడం లేదు. ఎప్పుడెప్పుడు ఈ సినిమా సెట్స్ పైకి వెళుతుందా? అని ఎన్టీఆర్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ మేకర్స్ నుంచి మాత్రం ఎలాంటి క్లారిటీ రావడం లేదు. రీసెంట్ గా ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ వర్క్ ని స్టార్ట్ చేసినట్టుగా దర్శకుడు కొరటాల శివ సినిమాటోగ్రాఫర్ రత్నవేలు ప్రొడక్షన్ డిజైనర్ సాబు సిరిల్ లతో చర్చిస్తున్న ఫొటోలని సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన చిత్ర బృందం ప్రీ ప్రొడక్షన్ వర్క్ ని స్టార్ట్ చేసినట్టుగా వెల్లడించింది. అయితే ఎప్పుడు సినిమా పట్టాలెక్కేది మాత్రం ఇంత వరకు వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో తాజా ఓ అప్ డేట్ ఒకటి ఫిల్మ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఫుల్ స్వింగ్ లో వున్న ఈ మూవీని జనవరి మిడ్ లో లాంఛనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభించబోతున్నారని తెలుస్తోంది. అంతే కాకుండా రెగ్యులర్ షూటింగ్ ని మాత్రం ఫిబ్రవరి నుంచి స్టార్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. కరోనా నేపథ్యంలో సాగే మెడికల్ మాఫియా స్టోరీగా ఈ మూవీ వుంటుందని తెలుస్తోంది. కరోనా టైమ్ లో సామాన్యుడు చేసిన హామా కారాలు.. అదునుగా భావించిన మెడికల్ మాఫియా చేసిన మారహోమం నేపథ్యంలో ఈ మూవీ వుంటుందని చెబుతున్నారు. అంతే కాకుండా ఎన్టీఆర్ ఈ మూవీలో స్టూడెంట్ లీడర్ గా కనిపిస్తారని పాలిటిక్స్ లో చురుగ్గా వుండే స్టూడెంట్ లీడర్ గా ఎన్టీఆర్ ఈ సినిమాలో అత్యంత పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.

## బాలయ్యను ప్రభాస్ తట్టుకుంటాడా?



నందమూరి బాలకృష్ణ హోస్ట్ గా కొనసాగుతున్న అన్ స్టాపబుల్ తదుపరి ఎపిసోడ్ లోకి రెబల్ స్టార్ ప్రభాస్ ముఖ్య అతిథిగా రాబోతున్న విషయం తెలిసిందే. అతనితోపాటు మరో మాస్ హీరో గోపీచంద్ కూడా మరో అతిథిగా స్పెషల్ అట్రాక్షన్ గా నిలవబోతున్నాడు. ఎలాంటి కాంట్రవర్సీ లేకుండా చాలా సింపుల్ గా ఉండే ఈ ఇద్దరు హీరోలు ఎలాంటి విషయాలపై స్పందిస్తారు అనేది కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగిస్తుంది. ఇక ఆదివారం రోజు ఎపిసోడ్ కు సంబంధించిన షూటింగ్ పనులను అయితే ముగించారు. అయితే ఈ ఎపిసోడ్ లో బాలయ్య బాబు ఎలాంటి ప్రశ్నలు అడుగుతాడు అనే విషయంలో కూడా అందరిలోనూ ఎంతో ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం అయితే ప్రభాస్ ను ఇబ్బంది పెట్టే విషాయాలపై బాలయ్య బాబు సరదాగా అడగబోతున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా అందులో పెళ్లి టాపిక్ హైలెట్ గా నిలవబోతున్నట్లు సమాచారం. ఇప్పటివరకు ఎన్నోసార్లు ప్రభాస్ పెళ్లిపై కథనాలు వెలబడ్డాయి. అయితే ఆ విషయంలో ప్రభాస్ బాలయ్య ప్రశ్నలకు ఎలాంటి సమాధానం చెబుతాడు అనేది చూడాలి. అలాగే అనుష్కతో కూడా డేటింగ్ అని అలాగే ఇటీవల కృతి సనోన్ తో డేటింగ్ అని వార్తలు కూడా చాలానే వచ్చాయి. ఆ విషయాలపై కూడా ప్రభాస్ ను బాలయ్య ఇరగటంలో పెట్టే విధంగా ప్రశ్నలు అడిగే ఛాన్స్ ఉందట. అయితే గతంలో గోపీచంద్ అనుష్క మధ్యలో కూడా కొన్ని రూమర్స్ వచ్చిన విషయం తెలిసిందే.

## విజయ్ సినిమాను రిజెక్ట్ చేసింది నిజమే: స్టార్ హీరో

తమిళ స్టార్ హీరో విజయ్ సినిమాలో ఛాన్స్ వస్తే నటించడానికి ఓవర్గం హీరోలు కూడా సిద్ధంగా ఉంటారు. ఎందుకంటే ఇప్పుడు అతని ఫ్యాన్ ఫాలోయింగ్ ఆ రేంజ్ లో పెరిగింది. విజయ్ సినిమాలో నటిస్తే వారి ఫ్యాన్స్ నుంచి కూడా మంచి సపోర్ట్ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే కొంతమంది విజయ్ సినిమాలో కీలక పాత్రలో నటించడానికి వెంటనే ఒప్పుకుంటారు. ఇదివరకే విజయ్ సేతుపతి మాస్టర్ సినిమాలో విలన్ గా కనిపించే అతని ఫ్యాన్స్ మద్దతు అందుకున్నాడు. ఒక విధంగా ఆ పాత్ర కూడా బాగా క్లిక్ అవ్వడమే కాకుండా మంచి పారితోషికం కూడా వచ్చింది. విజయ్ సినిమాలో నటిస్తే రెమ్యునరేషన్ విషయంలో కూడా జాక్ పాట్ కొట్టేసినట్లే అని చెప్పవచ్చు. అయితే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో విజయ్ 67వ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. అయితే ఆ సినిమాలో విలన్ పాత్ర కోసం ఒక ప్రముఖ హీరోను తీసుకోబోతున్నట్లుగా టాక్ అయితే వినిపించింది. ముఖ్యంగా విశాల్ దాదాపు ఫైనల్ అయినట్లు కూడా కథనాలు అయితే వైరల్ అయ్యాయి. ఇక మొత్తానికి హీరో విశాల్ ఇటీవల ఆ విషయంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. డైరెక్టర్ లోకేష్ ను సంప్రదించిన విషయం వాస్తవమేనని అయితే ప్రస్తుతం ఉన్న కమిట్మెంట్స్ కారణంగా తను కొత్త ప్రాజెక్టులను ఒకే చేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లుగా తెలియజేశాడు. ఆ కారణం చేతనే ఆ సినిమాలో నటించలేనని చెప్పినట్లుగా విషయాలు సున్నితంగా వివరణ అయితే ఇచ్చాడు. ఒకవైపు ఫ్యాన్స్ ను హర్ట్ చేయకుండా అతను ఇచ్చిన వివరణ అయితే బాగానే ఉంది. ఇక విలన్ పాత్రలో చేయడానికి తనకు



ఏమాత్రం ఇబ్బందులు లేదు అని మంచి పాత్రలు వస్తే అలాగే తనకు సమయం కుదిరితే చేస్తాను అని కూడా విశాల్ అన్నాడు. ఇక భవిష్యత్తులో మాత్రం తప్పకుండా విజయ్ తో ఒక సినిమాను డైరెక్టర్ చేయాలని ఉంది అని కూడా తను అన్నాడు. ఇక అందులో విలన్ పాత్ర అయినా సరే తాను నటించడానికి సిద్ధమే అని కూడా చెప్పుకొచ్చాడు. ఇక ప్రస్తుతం విశాల్ లాఠీ అనే సినిమాతో రెడీ అవుతున్న విషయం తెలిసిందే.

## సురేష్ బాబు మౌనానికి ఇవే కారణాలు



ఆమధ్య టిక్కెట్ ధరలు పెంపు..థియేటర్లు పున ప్రారంభవం వంటి విషయాల్లో టాలీవుడ్ ప్రముఖులు విజయవాడ చుట్టూ రౌండ్లు వేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొద్ది రోజులుగా మెగాస్టార్ చిరంజీవి ఎంట్రీతో వాటికో పరిష్కారం దొరికింది. అటుపై ఆగస్టులో జరిగిన ఇండస్ట్రీ బంద్..గిల్డ్ సమావేశాలు....ఛాంబర్ సమావేశాలు .. రీసెంట్ గా తెరపైకి వచ్చిన థియేటర్ల వివాదం తెలిసిందే. అయితే వీటిలో ఎక్కడా నిర్మాత సురేష్ బాబు కనిపించలేదు. అప్పట్లోనే ఆయనెందుకు రావడం లేదని మీడియా కథనాలు వెడెక్కించాయి. ఇష్టం లేక రాలేదా? ప్రభుత్వంతో వైరం లాంటి వ్యవహారాల్లో తల ఎందుకని? రాలేదా అంటూ ప్రచారాలు తెరపైకి వచ్చాయి. సోషల్ మీడియాలో కూడా సురేష్ బాబు ఎలాంటి స్పందన ఇవ్వలేదు. దీంతో రకరకాల సందేహాలు వ్యక్తం అయ్యాయి. తాజాగా వాటన్నింటికి ఒక్కొక్కటిగా సురేష్ బాబు వివరణలు ఇచ్చుకున్నారు. చిత్ర పరిశ్రమలో భిన్నమైన సమస్యల మీద భిన్నరకాల అభిప్రాయాలు వ్యక్తం అవుతుంటాయి. అందులో ఇది తప్పు..ఇది సరైందని ఎవరూ చెప్పలేరు. మొన్న బాలయ్య కూడా టికెట్ ధరల పెంపుపై మీరెందుకు విజయవాడ వెళ్లలేదు అని అడిగారు. ధరలు పెంచడం నాకు ఇష్టం లేదు. అలా చేస్తే సినిమా మధ్య తరగతి వాళ్లకి దూరం అవుతుంది అన్నది నా అభిప్రాయం. కానీ కొన్ని సినిమాలకు పెంచితే అది మేలు. భారీ బడ్జెట్ సినిమాలుంటాయి. పరిమిత బడ్జెట్ సినిమాలుంటాయి.

## కార్తికేయ 2 తరహాలో మరోటి వస్తుందట!

యంగ్ హీరో నిఖిల్ నటించిన కార్తికేయ మరియు కార్తికేయ 2 సినిమాలు ఆయన కెరీర్ లో నిలిచి పోయే సినిమాలు. ఆ రెండు సినిమాలు కూడా కమర్షియల్ గా మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. విభిన్నమైన నేపథ్యం మరియు కథతో రూపొందిన ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా కార్తికేయ 2 సినిమా వంద కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి బాలీవుడ్ ప్రేక్షకులను కూడా సర్ ప్రైజ్ చేసింది. అక్కడ కూడా సాలిడ్ కలెక్షన్స్ ను కార్తికేయ 2 సినిమా రాబట్టిన విషయం తెల్సిందే.




కార్తికేయ 2 సినిమా తో బాలీవుడ్ లో కూడా మంచి పేరును నిఖిల్ దక్కించుకున్నాడు. దాంతో ముందు ముందు ఆయన నుండి పాన్ ఇండియా సినిమాలు రాబోతున్నాయి. ప్రస్తుతం 18 పేజెస్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు గాను నిఖిల్ రెడీ అవుతున్నాడు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి అంటూ ఇప్పటికే ప్రకటన వచ్చింది. ఆ తర్వాత స్పై సినిమా తో నిఖిల్ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు గాను రెడీ అవుతున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. కార్తికేయ 2 సినిమా తరహాలోనే ముందు ముందు బాలీవుడ్ లో మరింతగా పాగా వేసే విధంగా పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో ఒక విభిన్నమైన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారట. కార్తికేయ 2 సినిమా తరహాలోనే ఆ సినిమా ఉంటుందని అంటున్నారు. ఒక భారీ బడ్జెట్ మూవీగా ఆ సినిమా ఉంటుందని అంటున్నారు. ఠాగూర్ మధు నిర్మాణంలో రూపొందబోతున్న ఆ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ఇంకా దర్శకుడి విషయంలో క్లారిటీ ఇవ్వడం లేదు. కానీ కొత్త దర్శకుడు అనే వార్తలు మాత్రం వస్తున్నాయి. ఠాగూర్ మధు చాలా నమ్మకంతో ఈ సినిమాను నిర్మించబోతున్నాడట.

## హిరణ్యకశిప నుంచి గుణశేఖర్ ఔట్?

రానా కథానాయకుడిగా గుణశేఖర్ దర్శకత్వంలో 'హిరణ్య కశిప' చిత్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్-గుణ టీమ్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. టాలీవుడ్ నుంచి రాబోతోన్న మరో ప్రతిష్టాత్మకంగా చిత్రంగా దీన్ని ప్రమోట్ చేసారు. అందుకు తగ్గట్టు హిరణ్య కశిప కథని గుణశేఖర్ సిద్ధం చేస్తున్నట్లు గత ఇంటర్వ్యూల్లో సురేష్ బాబు చెప్పుకొచ్చారు. మరి ఇప్పుడీ ప్రతిష్టాత్మక చిత్రం నుంచి గుణ శేఖర్ తప్పుకున్నారా? హిరణ్య కశిప బాధ్యతలు మరో అగ్ర దర్శకుడు చూస్తున్నాడా? అంటే అవుననే అనిపిస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సురేష్ బాబు హిరణ్య కశిప గురించి సంచలన వ్యాఖ్యలు చేసారు. గుణశేఖర్ పేరు ప్రస్తావించి ఎక్కడా మాట్లాడలేదు గానీ.... హిరణ్య కశిపకు సంబంధించి మరో పెద్ద దర్శకుడితో కలిసి పనిచేస్తున్నామన్నారు. ఆ విషయాలన్ని స్వయంగా రానా ప్రకటిస్తారని తెలిపారు. దీన్ని బట్టి హిరణ్య కశిప నుంచి గుణ శేఖర్ తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడా ప్రాజెక్ట్ లోకి మరో స్టార్ డైరెక్టర్ ని సీన్ లోకి తెచ్చారు. అతని ఆధ్వర్యంలో కథకి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. మరి గుణ శేఖర్ ఏ కారణంగా తప్పుకున్నారు? అసలు తప్పుకోవాల్సిన కారణాలు ఏమై ఉంటాయన్నది తెలియాలి. గతంలో సురేష్ బాబు గుణ ఆశ్వర్యంలో కథకి సంబంధించి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. అందులో తమ ఇన్వాల్వ్ మెంట్



కూడా ఉటుందని వినిపించింది. ఈ నేపథ్యంలో గుణ- సురేష్ బాబు మధ్యలో క్రియేటివ్ డిఫరెన్సెస్ ఏవైనా తలెత్తి తప్పుకున్నారా? అన్నది ఓ సందేహం కనిపిస్తుంది. ఈ కథని మొదలు పెట్టింది గుణశేఖర్. కొంత కాలంగా ఆయన చారిత్రాత్మక కథల్నే టార్గెట్ చేసి పని చేస్తున్నారు. 'రుద్రమదేవి' తర్వాత 'హిరణ్య కశిప'ని ప్రకటించారు. ఆ తర్వాత 'శాకుంతలం' తెరపైకి వచ్చింది. ఈసినిమా షూటింగ్ పూర్తయింది. కానీ ఇంత వరకూ మళ్లీ ఎలాంటి అప్డేట్ లేదు. ఇంతలో హిరణ్యకశిపకు సంబంధించి ఇలాంటి విషయం బయటకు రావడం సంచలనంగా మారింది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989